



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ






| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 323 | ది. 8-3-2026 | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 323 | Date : 8-3-2026 | Sunday | Pages : 8 | Rs.1/- |


### 30 ఏళ్ల క్రితం హైదరాబాద్‌లో చేసిన పొరపాటు...

# అమరావతిలో చేయను

- సైబరాబాద్‌లో భూములపై పెట్టుబడులు పెట్టాలని నాటి సీఎం చంద్రబాబు సూచించారు
- సీఎం సలహా పాటించక మంచి పెట్టుబడి అవకాశం కోల్పోయాను... అమరావతి విషయంలో ఆ తప్పు చేయను
- ఢిల్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ సందర్భంగా డీఎల్ఎఫ్ చైర్మన్ రాజీవ్ సింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు



**ఢిల్లీ, మార్చి 7 (వార్తాప్రభ) :** 30 ఏళ్ల క్రితం ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సలహా పాటించక హైదరాబాద్‌లో ఓ కీలక పెట్టుబడి అవకాశాన్ని, గొప్ప ఆదాయాన్ని కోల్పోయామని ప్రముఖ రియల్ ఎస్టేట్, హౌసింగ్ సంస్థ డీఎల్ఎఫ్ చైర్మన్ రాజీవ్ సింగ్ వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లోని రాయదుర్గం ప్రాంతంలో భూములపై పెట్టుబడులు పెట్టాల్సిందిగా చంద్రబాబు సూచించినా... భవిష్యత్‌ను సరిగ్గా అంచనా వేయలేక పెట్టుబడులు పెట్టలేదని రాజీవ్ సింగ్ అన్నారు. ఢిల్లీలోని రైసినా డైలాగ్ వేదిక వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబుతో డీఎల్ఎఫ్ చైర్మన్ రాజీవ్ సింగ్ కొద్దిసేపు భేటీ అయ్యారు. వారి భేటీలో నాటి అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. సీఎం చంద్రబాబు దార్శనికత, సైబరాబాద్ నిర్మాణంతో రాయదుర్గం ప్రాంతం హైదరాబాద్‌లో ప్రముఖ ఐటీ కేంద్రంగా ఎదిగిందని అన్నారు. నాడు భూములపై పెట్టుబడి పెట్టకుండా అవకాశం కోల్పోయానని... ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా నిర్మితం అవుతున్న రాజధాని అమరావతిలో ఆ తప్పు పునరావృతం కానివ్వనని అన్నారు. అమరావతిలో పెట్టుబడులకు రాజీవ్ సింగ్ ఆసక్తి వ్యక్తం చేశారు. త్వరలో అమరావతిని సందర్శించి పెట్టుబడి అవకాశాలను పరిశీలిస్తానని ముఖ్యమంత్రికి తెలిపారు. అమరావతితో పాటు విశాఖపట్నం అభివృద్ధిలో భాగస్వా మ్యం కావాలని డీఎల్ఎఫ్‌ను ముఖ్యమంత్రి ఆహ్వానించారు. అత్యుత్తమ మౌలిక సదుపాయాలు, ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఈ రెండు నగరాలను అభివృద్ధి చేయటమే తమ లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వ పాలసీలను, పెట్టుబడులకు గల అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు.



# మహిళల రక్షణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి: సీఎం రేవంత్







**హైదరాబాద్, మార్చి 7 (వార్తాప్రభ) :** మహిళలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. శనివారం జేఎన్‌టీయూలో స్టాండ్ విత్ హర్ కార్యక్రమానికి సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 'స్టాండ్ విత్ హర్' బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం మ-ుఖ్యమంత్రి మాట్లాడుతూ మహిళా దినోత్సవం జరుపుకుంటేనే బాధ్యత తీరిపోయినట్టు కాదన్నారు. మహిళా నాయకత్వం నుంచి వచ్చిన పార్టీ ద్వారా రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు.

**మహిళల పట్ల బాధ్యతల్ని నెరవేర్చాలి..** మహిళలను శక్తితో పోలుస్తామని,కుటుంబ గౌరవాన్ని కూడా మహిళలతో పోలుస్తామని సీఎం తెలిపారు. మహిళలకు వేధింపులు.. పట్టణాలు, కాలేజీలు, పబ్లిక్ ప్రాంతాలకు మాత్రమే పరిమితం కాలేదని.. సోషల్ మీడియాలో మహిళలు ఎక్కువగా వేధింపులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. 'మనల్ని మనం సవరించుకొని మహిళల పట్ల మన బాధ్యతల్ని నెరవేర్చాలి' అని సీఎం సూచించారు. మహిళల రక్షణ కోసం చట్టాలు చేస్తే బాధ్యత తీరిపోయిందని అనుకోవడం తప్పని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల కేటాయింపులు, రేషన్ కార్డులు అన్నీ మహిళల పేర్లమీద ఇస్తోందన్నారు. తెలంగాణలో స్వయం సహాయక సంఘాల మహిళలకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసి విద్యుత్ శాఖకు అమ్మే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిందని తెలిపారు. ఈ నిర్ణయంతో మహిళలు అదానీ, అంబానీల స్థాయిలో విద్యుత్ రంగంలో పోటీ పడే అవకాశం ఇచ్చామన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం పలు అవకాశాలు కల్పిస్తోందని సీఎం రేవంత్ వెల్లడించారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం ద్వారా వారి స్వేచ్ఛ పెరిగిందని సీఎం తెలిపారు. జిల్లాల్లో ప్రభుత్వ స్థలాలు కేటాయించి మహిళల చేతుల్లో పెట్రోల్ బంకులు నిర్వహించే అవకాశాలు ఇచ్చామన్నారు. దేశంలోనే తొలిసారి మహిళా యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టింది తెలంగాణ ప్రభుత్వమని చెప్పారు. రాష్ట్రంలో చీఫ్ సెక్రటరీ సహా కీలక అధికార పదవుల్లో మహిళలకు అవకాశాలు కల్పిస్తున్న ప్రభుత్వం తమదే అని అన్నారు. మహిళల శక్తి, నైపుణ్యంపై ప్రభుత్వానికి సంపూర్ణ విశ్వాసం ఉందని స్పష్టం చేశారు. తెలంగాణను దేశంలోనే మహిళలకు అత్యంత భద్రత కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. మహిళల రక్షణను సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని సీఎం రేవంత్ అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగితేనే కుటుంబం, రాష్ట్రం, దేశం బలపడుతుందన్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో మహిళలు సైంటిస్టులు, డాక్టర్లు, ఇంజనీర్లుగా రాణిస్తున్నారని తెలిపారు. మహిళలు ధైర్యంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. ఎక్కడైనా మహిళలపై వేధింపులు జరిగితే నిలబడి ప్రశ్నించే ధైర్యం సమాజంలో రావాలన్నారు. కాలేజీలు, బస్టాండ్లు సహా ఎక్కడైనా జరిగే వేధింపులను చూసీ చూడనట్టు ఉండడం కూడా నేరాన్ని ప్రోత్సహించడమే అని అన్నారు. సోషల్ మీడియా ద్వారా మహిళలపై సైబర్ వేధింపులు పెరుగుతున్నాయని తెలిపారు. మహిళలపై మార్ఫింగ్, ఫేక్ వీడియోలు వంటి సైబర్ నేరాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు.

# సమాజ అభివృద్ధి మహిళా సాధికారత తోనే సాధ్యం

- డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు
- మహిళల సాధికారతకు అందరు కృషి చేయాలి
- జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి
- ప్రముఖ సినీ సంగీత దర్శకుడు ఆర్. పి. పట్నాయక్

**హైదరాబాద్,మార్చి 7 (వార్తాప్రభ) :** మహిళా సాధికారత సాధించకుండా దేశ ప్రగతిని ఊహించలేమని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు అన్నారు. శనివారం బ్లిస్ బర్గ్ ఫ్యూచర్ ఆఫ్ హోప్ ప్రముఖ అంతర్జాతీయ సంస్థ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలను గౌరవించని సమాజం పురోగతి సాధించలేదని జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు డాక్టర్ దుండ్ర కుమారస్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వకులాభరణం కృష్ణమోహన్ రావు ముఖ్యఅతిథిగా, కార్యక్రమం ప్రధాన నిర్వహకుడిగా దుండ్ర కుమారస్వామి విశిష్ట అతిథిగా, ఆర్పి పట్నాయక్, వివిధ రంగాల చెందిన ప్రముఖులు , డాక్టర్ వినయ్ పాండురంగ తదితరులు డాక్టర్ హరికుమార్ అతిథులుగా పాల్గొన్నారు కార్యాలయంలో ఘనంగా ఉత్సవం నిర్వహించబడింది. ఈ సందర్భంగా హైదరాబాద్ నగరంలో వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందిస్తున్న 25 మంది మహిళా మూర్తులకు పురస్కారాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా



నిర్వహించిన సభలో డాక్టర్ వకుళాభరణం ప్రసంగిస్తూ, సనాతనంగా మహిళలను గౌరవించడం కొనసాగుతున్నప్పటికీ ఆధునిక వ్యవస్థలో క్రైమ్ రేటు పెరగడం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం స్త్రీల పట్ల ఆందోళన కలిగించే సంఘటనలు పెరిగాయని ఎన్సీఆర్బీ నివేదికలో పేర్కొనబడడం విచారకరమని అన్నారు. ఈ పరిణామాలు సమాజానికి మంచిది కాదని ఆయన అన్నారు. జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు, దుండ్ర కుమారస్వామి మాట్లాడుతూ, మహిళల అభివృద్ధి జరిగినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని, దేశం కూడా అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. మహిళల సాధికారత కోసం ప్రతి ఒక్కరు కృషి చేయడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్. పి. పట్నాయక్ ప్రసంగిస్తూ, స్త్రీ తల్లిగా, అమ్మమ్మగా వివిధ రూపాలలో మన జీవితాల్లో ఉండే అనుభూతి ఎంతో మాధుర్యమైనదని అన్నారు. స్త్రీని గౌరవించడంలో తల్లిని చూడాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుధావాణి, డాక్టర్ లక్ష్మీ, డాక్టర్ హరికృష్ణ, డాక్టర్ భాటియా, విద్యాసంస్థల అధినేత మేఘన, ప్రముఖ సినీనటి కైరా అద్వానీ,సింగర్ మమత, డాక్టర్ రమాదేవి, ప్రొఫెసర్ రేఖా దయాల్, శశిబాల రామ్మోహన్ రావు, ప్రముఖ రచయిత్రి పవిత్ర సింధూరన్, ప్రముఖ తమిళ నటి తదితరులు పాల్గొన్నారు.




### ప్రకృతి వ్యవసాయం లాభసాటి సాగుకు మార్గం: మంత్రి సవిత

- ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విజయవాడలో ప్రకృతి వ్యవసాయంపై రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్

- 8లో

### అంగరంగ వైభవంగా తిరుపతమ్మ కు పసుపు కుంకుమలు..





**పెనుగంచిప్రోలు,మార్చి 7 (వార్తాప్రభ) :** తిరుపతమ్మ అమ్మ వారి చిన్న తిరునాళ్ళ మహోత్సవాల ల్లో భాగంగా నాల్గో రోజు శనివారం సాయంత్రం అమ్మ వారికి పసుపు కుంకుమ కార్యక్రమం అంగరంగ వై భవంగా జరిగింది. తిరుపతమ్మ అమ్మ వారి చిన్న తిరునాళ్ళ లో ప్రధాన ఘటం గా భావించే ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి లక్షలాది మంది భక్తులు పెనుగంచిప్రోలు తరలి వచ్చారు. అమ్మ వారి పుట్టింటి గ్రామ మైన అనిగండ్ల పాడు నుండి అమ్మ వారి వంశీకులు కొల్లా శ్రీనివాసరావు పసుపు కుంకుమ లతో పాటు సారెను, విద్యుత్ దీపాలతో అలంకరిచిన ఎడ్ల బండ్ల పై ఉంచి, సమారు 200 ఎడ్ల బండ్ల పైగా ఊరేగింపుగా తిరుపతమ్మ ఆలయానికి పసుపు కుంకుమలు తీసుకువచ్చారు.ముందుగా అనిగండ్ల పాడు గ్రామంలోని గ్రామస్తులు, శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య, డిప్యూటీ కమిషనర్ మరియు ఆలయ ఈ ఓ.బి. మహేశ్వర రెడ్డి, ఉత్సవ కమిటీ చైర్మన్ చుంచు రమేష్ బాబు, ఆలయ ప్రధాన అర్చకులు మర్రే బోయిన గోపి బాబు ల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాన్నీ మార్రెబోయిన సూరిబాబు, శివరాం బోట్ల ఆంజనేయశర్మ, వేద పండితులు కిరణ్ శర్మ దిలీఫ్ శర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కన్నులారా విక్షి శీచేందుకు అనేక రాజకీయ పార్టీల నాయకులు మరియు తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు చింతల సీతారామయ్య, ఆలయ మాజీ చైర్మన్లు నూతల పాటి చెన్న కేశవరావు, లగడపాటి వెంకటేశ్వర రావు, కాకాని శ్రీనివాసరరావు, కర్ల వెంకట నారాయణ, పెనుగంచిప్రోలు గ్రామ సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి,మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మాదల శ్రీనివాసరావు, మండల ప్రెస్ క్లబ్ కన్వీనర్ బోళ్ల రవికుమార్, టీ డి పి నాయకులు గింజూపల్లి గోపీచంద్. మాదినేని వెంకట్రావు, కొత్త పల్లి, సతీష్ కుమార్, మాదినేని శివా, గుగులోతు రమేష్,ముళ్లపాటి జ్యోస్నా ప్రియాంక నల్లపు నేని కొండ, అజాద్, ఖశీ భం చిరంజీవి, బాడిశా చిన్న మీరయ్య, ముళ్లగి రి రాంబాబు, ముళ్లపాటి రాముఅనిగండ్ల పాడు సర్పంచ్ బోశెట్టి జ్యోతి బ్రాహ్మం, ,సీపీఐ నాయకులు వలం కొండ బ్రాహ్మం, పాటిబండ్ల లక్ష్మయ్య గడ్డం శ్రీనివాసరరావు, సిపిఎం నాయకులు గురవయ్య, దార నాగేశ్వర రావు, తురక కొండ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### “వార్తాప్రభ” కథనాలకు స్పందించిన మున్సిపల్ యంత్రాంగం

# రాజీవ్ గృహకల్ప పార్కులో మొదలైన 'క్లీన్ డ్రైవ్'

- “వార్తాప్రభ”వరుస వార్తా కథనాలతో అధికారులు ఉక్కిరిబిక్కిరి
- ఎట్టకేలకు పార్కులోని చెత్త, భవన శిథిలాల తొలగింపు ప్రారంభం.
- హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు.. జర్నలిజం పవర్ అంటే ఇదే







**జగద్గిరిగుట్ట,మార్చి 7 (వార్తాప్రభ) :** ప్రజా సమస్యల పరిష్కారంలో వార్తా కథనాలు ఎంతటి కీలక పాత్ర పోషిస్తాయో జగద్గిరిగుట్ట రాజీవ్ గృహకల్ప పార్కు ఘటన మరోసారి నిరూపించింది. పార్కులో పేరుకుపోయిన టన్నుల కొద్దీ చెత్త, భవన శిథిలాలపై 'వార్తాప్రభ' దినపత్రికలో వరుసగా వచ్చిన కథనాలకు ఎట్టకేలకు అధికార యంత్రాంగం దిగివచ్చింది. గత కొన్ని రోజులుగా అధికారుల నిర్లక్ష్యంపై నిప్పులు చెరిగిన కథనాలు మున్సిపల్ వర్గాల్లో ప్రకంపనలు సృష్టించడంతో, శనివారం ఉదయం నుండే పార్కు శుద్ధీకరణ పనులు ముమ్మరంగా ప్రారంభమయ్యాయి.

**క్షేత్రస్థాయిలో కదులుతున్న యంత్రాంగం..** రాజీవ్ గృహకల్ప ఎక్స్టెన్షన్ పేరుతో గతంలో పగలగొట్టిన గోడల శిథిలాలను డస్ట్ పౌడ ర్‌ను పార్కులోనే పడవేయడంతో అది ఒక చెత్త కుప్పగా మారింది. దీనిపై స్థానిక జర్నలిస్ట్ క్షేత్రస్థాయి పరిశీలన చేసి, అధికారుల నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ వరుసగా మూడు కథనాలను ప్రచురించారు. జేసీబీ లేదని అధికారులు సాకులు చెప్పినప్పటికీ, వార్తల ఒత్తిడి పెరగడంతో శనివారం ఉదయాన్నే జేసీబీ, టిప్పర్, సిబ్బందితో రంగంలోకి దిగిన మున్సిపల్ యంత్రాంగం చెత్తను తరలిస్తోంది.

**విలేకరి పోరాటానికి స్థానికుల ప్రశంసలు..** పార్కును ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేసిన జర్నలిస్ట్ కు రాజీవ్ గృహకల్ప వాసులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. అధికారులు ఇకనైనా ఇలాంటి పనులు పునరావృతం కాకుండా చూడాలని, పార్కును సుందరంగా తీర్చిదిద్దాలని కోరుతున్నారు.

## గ్రామ పంచాయితీ కార్యాలయం - చెన్నారావుపాలెం

### టెండరు ప్రకటన

తేది : 07-03-2026

ఎన్టీఆర్ జిల్లా, వీరులపాడు మండలం, చెన్నారావుపాలెం గ్రామ పంచాయతీ 2026-27 సంవత్సరమునకు గ్రామ పంచాయితీ ఏరియాలో ఈ దిగువ వివరించిన పనులు చేయుటకు రేట్ కాంట్రాక్ట్ పద్ధతిపై-2 (ఇద్దరు) వ్యక్తుల సేవలు వినియోగించుకొనుటకు 2 (ఇద్దరు) వ్యక్తుల సప్లయి కోరుతూ ది. 13-03-2026వ తేదీ ఉదయం 11 గంటలకు సీలు టెండరు స్వీకరించబడి అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు అప్పటికి హాజరైన టెండరు దార్ల సమక్షంలో సదరు టెండర్లు తెరవబడును. మిగిలిన వివరములు ఆఫీస్ పని వేళ అందు అడిగి తెలుసుకొనగలరు.

| వ.నెం | టెండరు వివరము | టెండరు కాలము | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | గ్రామ పంచాయితీ వీధి దీపములు రిపేరు పనులు నిర్వహించుటకు-1 (ఒకరు) వ్యక్తులు సేవలు | 01.04.2026 నుండి 31.03.2027 వరకు (ఒక సంవత్సర కాలము) | రూ.1000/- |
| 1) | గ్రామ పంచాయితీ ఏరియాలో స్వీపరు పనులు నిర్వహించుటకు-1 (ఒకరు) వ్యక్తులు సేవలు | -Do | రూ.1000/- |

నోట్ :-

1. గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. గ్రామ పంచాయితీ నిధుల లభ్యతను బట్టి చెల్లింపులు జరుపబడును

సం/- పత్తిపాటి మల్లిఖార్జునరావు
సర్పంచ్
గ్రామ పంచాయితీ - చెన్నారావుపాలెం

సం/- వై.సునీల్ కుమార్
పంచాయితీ కార్యదర్శి
గ్రామ పంచాయితీ - చెన్నారావుపాలెం

## ఎస్ఎంఎ డిసీజ్ ట్రీట్మెంట్ కు శ్రీ సిద్ధార్థ పదివేల రూపాయలు అందజేత



**విస్సన్నపేట,మార్చి 7 (వార్తాప్రభ) :** తెలంగాణ రాష్ట్రం లోని మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి సహస్ర (7) మహావీర్(4) లకు ఎస్ఎంఎ డిసీజ్ నివారణకు విరాళాలు సేకరిస్తున్న పూర్వ విద్యార్థులకు శ్రీ సిద్ధార్థ విద్యాసంస్థల తరఫున పదివేల రూపాయలు అందించినట్లు హై స్కూల్ ప్రిన్సిపాల్ వి రమణ కుమార్ తెలియజేశారు. వారికి ట్రీట్మెంట్ కొరకు 32 కోట్ల రూపాయలు ఖర్చు అవుతున్న తరుణంలో సంస్థ అధినేత మేడా మోహనరావు స్థానికంగా అందుబాటులో లేకపోయిన ఫోన్ ద్వారా సమాచారం అందించి వారి ఆదేశాలతో పదివేల రూపాయలు విరాళం అందించినట్లు ఆయన చెప్పారు.

## రాష్ట్రంలో ప్రప్రథమంగా చలివేంద్రాలు ప్రారంభించిన గ్రామ సర్పంచ్

● సాధుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు





**విస్సన్నపేట,మార్చి 7 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో మండుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకొని ఇటీవల వార్తా ప్రభ దినపత్రికలో వచ్చిన కథనాన్ని చదివిన ప్రజాప్రతినిధులు అధికారులు చలివేంద్రాలు ప్రారంభానికి శిఖరం చుట్టారు. రాష్ట్రంలో ప్రప్రథమంగా విస్సన్నపేట మండల కేంద్రంలో లక్ష్మీ టాకీస్ సెంటర్ లో గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు దంపతులు, సెయింట్ థెరీసా సెంటర్ లో, వైసీపీ పట్టణ పార్టీ అధ్యక్షులు ఎన్ వి కుటుంబరావు, బస్టాండ్ సెంటర్ నందు మండల వైసీపీ అధ్యక్షులు ఓలేటి దుర్గారావు, మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ గద్దల మల్లయ్య, ఎంపీడీవో చిన్న రాట్నాలు ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో వైస్ ఎంపీపీ రెడ్డి శ్రీనివాసరావు ఉప సర్పంచ్ మందపాటి సత్యనారాయణ రెడ్డి, ఈవో హరికృష్ణ కుమార్, జిల్లా నాయకులు ప్రకాష్, ఏ లాలయ్య, పి లక్ష్మయ్య,కోట శ్రీను,వార్డు మెంబర్ పిల్లి రాజేష్, శివాలయం వీధి వైసిపి నాయకులు రామవరపు దుర్గ, కోట లక్ష్మణ, రెడ్డి ముత్యాలు, ఏ హరి, నటరాజ్, చందా, చిన్నప్ప తదితరులు పాల్గొన్నారు. మండువేసవి ప్రారంభంలోనే వాతావరణశీ వేడి గాలులతో నిండిపోవడంతో పాదచారులకు వాహనదారులకు గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు తీసుకున్న నిర్ణయం మరపురాని మరువలేని మహోన్నతమైనదని సర్వత్ర అనుకుంటున్నారు.

## గ్రూప్ వన్ అధికారులకు స్వీయ సంరక్షణ, ఒత్తిడి నిర్వహణపై ధనుంజయ్ రావు శిక్షణ



**మంగళగిరి, మార్చి 7 (వార్తాప్రభ) :** గ్రూప్–1 అధికారులకు శిక్షణ మంగళగిరిలోని ఆంధ్రప్రదేశ్ హ్యూమన్ రిసోర్స్ డెవలప్మెంట్ ఇన్స్టిట్యూట్ లో నిర్వహిస్తున్న మూడు రోజుల రాష్ట్రస్థాయి రెసిడెన్షియల్ శిక్షణ కార్యక్రమంలో వికెఆర్ ఒ విఎన్ బి ఎడ్యుకేషన్ గ్రూప్ ఎంబీఏ విభాగ అసోసియేట్ ప్రొఫెసర్ ఎన్. ధనుంజయరావు శిక్షణ అందించారు. రాష్ట్రంలోని వివిధ శాఖలకు చెందిన గ్రూప్–1 అధికారులకు స్వీయ సంరక్షణ, ఒత్తిడి నిర్వహణ అంశాలపై ఆయన అవగాహన కల్పించారు. విధి నిర్వహణలో మానసిక సమతుల్యత, భావోద్వేగ నియంత్రణ, సమయపాలన, ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరాన్ని వివరించారు. ఉద్యోగ బాధ్యతల నడుమ ఒత్తిడిని సమర్థవంతంగా ఎదుర్కొనే విధానాలు, నిర్ణయాలలో స్పష్టత పెంపొందించుకునే మార్గాలను ఉదాహరణలతో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు ఈ శిక్షణను ఉపయుక్తంగా అభివర్ణించారు.

## చింతల సీతారామయ్య 40 వేల సొంత నిధులతో కాజ్ వే సుందరీకరణ...



**పెనుగంచిప్రోలు,మార్చి 7 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి చిన్న తిరణాల సందర్భంగా పెనుగంచిప్రోలు కాజ్ వే పై లైటింగ్ పోల్స్ లకు వెలుగులు చిమ్మే దండలను 40 వేల రూపాయలతో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య ఏర్పాటు చేసినారు. కాజు వే వెలుగులతో కనువిందు చేస్తున్నడంతో భక్తులు గ్రామ ప్రజలు లైటింగ్ దండలు ఏర్పాటు చేసినందుకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య కు ప్రత్యేక అభినందనలు తెలుపు తున్నారు..

## రూరల్ వైద్యుల సంక్షేమ సంఘంచే ఉచిత వైద్య మెగా శిబిరం...



**పెనుగంచిప్రోలు,మార్చి 7 (వార్తాప్రభ) :** రూరల్ వైద్యుల సంక్షేమ సంఘం ఏపీ నందిగామ డివిజన్ ఆధ్వర్యంలో శ్రీ తిరుపతమ్మ చిన్న తిరునాళ్ల మహోత్సవం సందర్భంగా పెనుగంచిప్రోలు లో 24 గంటలు ఉచిత వైద్య శిబిరం జరిగినది. ఈ వైద్య శిబిరం ఐదు రోజులు జరుగును ఈక్యాంపును సందర్శించి వివరములు అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ వైద్యులు 35 మంది పాల్గొని 2000 మందికి వైద్య సేవలు అందించారు. షుగర్ బీపీ పరీక్షలు చేసినారు. గ్రామీణ వైద్యులు ఇంతటి గొప్ప మెగా వైద్య శిబిరం చేసినందుకు వారు అభినందించినారు. ఈ క్యాంపు నిర్వాహకులుగా పుట్టం శ్రీనివాసరావు, పసుపులేటి శ్రీనివాసరావు లు ఉన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డివి నాగేశ్వరరావు పర్యవేక్షించారు. నందిగామ డివిజన్ గ్రామీణ వైద్యులందరూ పాల్గొని ఈ క్యాంపు జయప్రదం చేశారు. వైద్య సోదరులందరూ ఈ క్యాంపుకు సహకరించారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరమునకు మందులు పంపిణీ చేసిన దాతలకి రక్తపరీక్ష చేసిన దాతలకు మాకు సహకరించిన గ్రామీణ వైద్యులకు ఆలయ చైర్మన్చుంచు రమేష్ బాబు కి, ఈవో బి. మహేశ్వర రెడ్డి కి, విద్యుత్ సిబ్బందికి, సహకరించిన పంచాయతీ ఈ ఓ జి. శ్యామ్ కుమార్ కీ మరియు సిబ్బందికి అందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ మెగా వైద్య శిబిరంలో రాష్ట్ర కోశాధికారి బసవరాజు, ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెల్లంకి రాంబాబు, ఎన్టీఆర్ జిల్లా కోశాధికారి బి. గురునాథం, జగ్గయ్యపేట డివిజన్ ఉపాధ్యక్షులు హరీ పండు నందిగామ డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా తిరుపతమ్మ అమ్మ వారి చిన్న తిరునాళ్ళ మహోత్సవాలు...





**పెనుగంచిప్రోలు, మార్చి 7 (వార్తాప్రభ) :** తెలుగు రెండు రాష్ట్ర ల లోనే అత్యంత ప్రసిద్ధి గాంచిన పెనుగంచిప్రోలు తిరుపతమ్మ అమ్మవారి చిన్న తిరునాళ్ళ మహోత్సవాలలో భాగంగా నాల్గొవ రోజు శనివారం పెద్ద ఎత్తున భక్తజన సందోహం నెలకొంది ఉభ య రాష్ట్ర లకు చెందిన భక్తులు పెద్ద సంఖ్య లో పిల్లా పాపలతో తరలి వచ్చి మున్నేటి లో పవిత్ర స్నానాలు అస రించి పాల పొంగళ్ళు నిర్వహించి అమ్మ వారికి సమర్పి ంచి మొక్కులు చెలించు కున్నారు, కాగా పెద్ద సంఖ్య లో భక్తులు హాజరావ్వాడంతో క్యూ లై న్ లో అమ్మ వారిని దర్శించు కునేందుకు సుమారు మూడు గంటలు సమయం పట్టింది, దీనితో చంటి పిల్లలతో వచ్చిన తల్లి దండ్రులు ఇబ్బందులకు గురి అయిన్నారు, కాగా చిన్న తిరునాళ్ళ సందర్భంగా భక్తులు కోసం సాం స్కృతిక కార్యక్రమాలు వేదిక ఏర్పాటు చేసి భక్తుల ను అనందింప జేస్తున్నారు. అసోసియేషన్ ఆధ్వర్య ంలో అమ్మ వారి ఆలయం వద్ద ఉ చ్చిత మెడికల్ క్యాంపు ను ఏర్పాటు చేసి భక్తుల కు మందులు పంపి ణి చేస్తూ న్నారు..అలాగే వచ్చిన భక్తుల కు వినోదం కోసం జావింట్ వీలు, బ్రేక్ డ్యాన్స్,పడవ ఉయ్యాల, పలు రకాల వినోద కార్యక్రమాలు దేవస్థానం వారు ఏర్పాటు చేశారు..

## ప్రతి ఒక్కరూ జి ఎస్ టి పైన అవగాహన కలిగి ఉండాలి..





**గుంటూరు, మార్చి 7 (వార్తాప్రభ) :** స్థానిక తెల్లాకుల జాలయ్య పోలిశెట్టి సోమ సుందరం కళాశాల (స్వయం ప్రతిపత్తి ) వాణిజ్య శాస్త్ర విభాగం వారి ఆధ్వర్యంలో ఈరోజు "కెరీర్ ఆపర్చునిటీస్ ఇన్ జి ఎస్ టి అండ్ ఇండైరెక్ట్ టాక్సస్ " పైన డిగ్రీ విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి వి హెచ్ కామేశ్వర శాస్త్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్ కె మస్తాన్ వలి (అసిస్టెంట్ కమీషనర్ మరియు పి ఎస్ టూ ప్రిన్సిపల్ సెక్రటరీ, కమర్షియల్ టాక్సస్ టూ గవర్నమెంట్ ) మాట్లాడుతూ జి ఎస్ టి గురించి ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తెలుసుకోవాలని, మనం కొనుగోలు చేసే వస్తువులపై జి ఎస్ టి ఉందా, ఉంటే ఎంత శాతం మనం చెల్లిస్తున్నాము అనే విషయాన్ని గమనిస్తూ ఉండాలని...

## పిలుపు ఏదైనా సమాజం ఎదుగుదలకు మహిళే ఆధారం

● కె.వి.ఆర్ జూనియర్ అండ్ ఒకేషనల్ కాలేజీ అధినేత కెవిఆర్



**విస్సన్నపేట,మార్చి 7 (వార్తాప్రభ) :** మహిళా దినోత్సవం చరిత్ర గొప్పదని 1975 సంవత్సరంలో ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం గుర్తించిందని ఈ మహిళా దినోత్సవం ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలలో మహిళల హక్కులు స్త్రీ పురుష సమానత్వం వైపు దృష్టిని తీసుకురావడంతో సహాయపడుతుందని కె.వి.ఆర్ జూనియర్ అండ్ ఒకేషనల్ కాలేజీ అధినేత కే వెంకటేశ్వర రావు అలియాస్ కెవిఆర్ విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. ప్రతి సంవత్సరం మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని చరిత్రత్మకమైన ఉద్యమమే మహిళా దినోత్సవానికి బాటలు వేసిందని తమ పని గంటలు తగ్గించమని కోరుతూ మహిళలు చేపట్టిన ఉద్యమం ఒక్క అడుగుతో ప్రారంభమై దేశ దేశాలకు వ్యాపించి పెద్ద ఎత్తున మహిళా ఉద్యమంగా మారిందన్నారు. మహిళలపై జరుగుతున్న అన్ని రకాల నిరక్షతపై అవగాహనను కల్పించడానికి తోడ్పడుతుందని మహిళా దినోత్సవం ను ప్రతి ఒక్కరూ తమ జీవితాలలో మహిళల విలువ ప్రాముఖ్యతను గుర్తించే రోజుగా కచ్చితంగా పరిగణించాలని చెప్పారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఈ సంవత్సరం ఆదివారం నాడు వచ్చిందని ఈ దినోత్సవం అన్ని రంగాలలో ముఖ్యంగా పని విద్య రాజకీయాలు సంస్కృతి తదితర రంగాలలో మహిళలు బాలికలు సాధించిన విజయాలను గుర్తించడానికి ఉద్దేశించబడిందని సమాన హక్కులు న్యాయమైన అవకాశాల అవసరమును గుర్తించి మాట్లాడానికి కూడా ఇది ఒక వేదిక అని ఆయన తెలియజేశారు. సావిత్రిబాయి పూలే మహారాష్ట్రకు చెందిన ఉపాధ్యాయురాలు కవయిత్రి సంఘసంస్కర్త ఆమె భర్త జ్యోతిరావు పూలే 1848 సంవత్సరంలో మహారాష్ట్రలోని పూణేలో భిడేవాడ సమీపంలో మొట్టమొదటి ఆధునిక భారతీయ బాలికల పాఠశాలలను ఒకదానిని స్థాపించారని ఎంతోమంది బాలికలకు చదువు చెప్పించారని మహిళలకు విద్య ఎంత అవసరమో సమాజానికి తెలియజేశారని మహిళల విద్య కోసం ప్లేగు వ్యాధి కారణంగా సావిత్రిబాయి పూలే మార్చి 10 , 18 97న శివ ఐక్యం చెందటం జరిగిందన్నారు. తొలుత ఈ కార్యక్రమంలో భాగంగా కేకు కట్ చేసి పంపిణీ చేశారు.

## హెటెరో ల్యాబ్స్ జాబ్స్ సాధించిన వికాస్ విద్యార్థులు



**విస్సన్నపేట,మార్చి 7 (వార్తాప్రభ) :** స్థానిక వికాస్ ఫార్మసీ ప్రాంగణంలో హెటెరో ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ ఆధ్వర్యం లో నిర్వహించిన ఇంటర్వ్యూలలో 55 మంది అర్హత సాధించినట్లు వికాస్ విద్యా సంస్థల అధినేత నర్సిరెడ్డి నరెడ్ల తెలియజేశారు. ఈ నియామక ప్రక్రియలో మొత్తం 250 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, ప్లేస్మెంట్ ఆఫీసర్ డా. చల్లా సుధీర్ రెడ్డి డా వెంకట్ డా తిరుమలేశ్వరరావు, వి. రాంబాబు ఎస్ కే మీరావలి, హెటెరో ల్యాబ్స్ సంస్థ హెచ్.ఆర్. ఆఫీసర్ టి. విజయ్ కుమార్ ప్రొడక్షన్ మేనేజర్ శ్రీనివాస్ వేణుమాధవ్ ఇంటర్వ్యూ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులకు మంచి అవకాశాన్ని కల్పించిన హెటెరో ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు వికాస్ విద్యాసంస్థల యాజమాన్యం కృతజ్ఞతలు తెలియజేశారు .

## త్రాగు నీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలి



**కోడూరు, మార్చి 7 (వార్తాప్రభ) :** వేసవి నేపథ్యంలో గ్రామాలలో త్రాగు నీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని,అధికారులు సమన్వయంతో పని చేయాలని కోడూరు మండల ఎంపీపీ కొండవీటి వెంకట కుమారి పేర్కొనారు. శనివారం కోడూరు మండల మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ అధ్యక్షుతన సర్వ సభ్య సమావేశం శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా వివిధ శాఖల అధికారులు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, వాటి అమలు చేస్తున్న విధానాన్ని గూర్చి వివరించారు. జడ్పిటిసి యాదవ రెడ్డి వెంకట సత్యనారాయణ, ఎంపీడీవో సుధా ప్రవీణ్ ,వివిధ శాఖల అధికారులు,గ్రామ సర్పంచ్ లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

## వైభవంగా తిరుపతమ్మ 90 అడుగుల దివ్య ప్రభోత్సవం..





**పెనుగంచిప్రోలు,మార్చి 7 (వార్తాప్రభ) :** శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి చిన్న తిరునాళ్ళ లో భాగంగా మూడొ రోజు ఉత్తర భారత దేశం లోనే 90 అడుగుల దివ్య ప్రభోత్సవం పెనుగంచిప్రోలు లో శుక్రవారం రాత్రి 10 గంటలకు వైభవంగా జరిగింది, స్థానిక పోలీస్ స్టేషన్ లో పేర్లు నమోదు చేసుకున్న రైతులు లాటరీ ద్వారా ఎంపికయినా రైతులు దివ్యప్రభకు ఎద్దులు కట్టి ముందుకు సాగారు.,ఆలయ ఈ ఓ. బి. మహేశ్వ ర రెడ్డి, ఉత్సవ కమిటీ చైర్మన్ చుంచు రమేష్ బాబు, వేద పండితులు కిరణ్ శర్మ, దిలీఫ్ శర్మ, ఆలయ ప్రధాన అర్చకులు మర్రే బోయిన గోపి బాబు, సూరి బాబు, గోపి, ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి న్నారు, నందిగామ డివిజన్, ఏ సి పి, లలిత కుమారి, జగ్గయ్యపేట సి ఐ వెంకటేశ్వర రావు, నందిగామ సి ఐ లక్ష్మి నాయుడు పర్యవేక్షణ లో స్థానిక ఎస్ ఐ. అర్జున్ బందోబస్త్ ఏర్పాట్లు చేశారు, ఈ కార్యక్రమంలో లో తహసీల్దార్ శాంతి లక్ష్మి,మాజీ చైర్మన్ కాకాని శ్రీనివాసరరావు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కత్తపల్లి సతీష్ కుమార్, తెలుగుదేశం పార్టీ విజయవాడ పార్లమెంట్ అధికార ప్రతినిధి నల్లమోలు వెంకట రామ వర ప్రసాద్, మండల సమైఖ్య అధ్యక్షురాలు కర్ల కోటేశ్వరి, గూగులోత్ రమేష్, శ్రీనివాస్ పంతులు, ముళ్లపాటి జస్వనీ ప్రీయాంక,ఆలయ ఈఈ రమా, ఏ ఈ ఓ. జంగం శ్రీనివాసరావు, ఏ ఈ లు రాజు, అరవింద్, సూపర్ డెంట్ రాజు, ఇన్స్పెక్టర్ జంగం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..

## ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభించిన ఎస్ఐ అర్జున రాజు



**విస్సన్నపేట,మార్చి 7 (వార్తాప్రభ) :** స్థానిక మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాయల సుబ్బారావు సారథ్యంలో శని, ఆది వారాలలో నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరానికి వందలాది మంది ప్రజలు పోటెత్తారు. శంకర్ కంటి వైద్యశాల ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో ఉచిత సలహాలు పరీక్షలు అవసరమైన వారికి మందులు ఆపరేషన్లు నిర్వహించే లక్ష్యంగా పథక రచన చేసినట్లు రాయల సుబ్బారావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొంగల శ్రీనివాసరావు, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఏ శివభాజి, మ్యాంగో మండి అధినేత రాయల కిట్టు, ముత్తం శెట్టి వంశీ, గిరిజన సంఘ నాయకులు రాంబాబు, అశోక్, ఎస్సీ నాయకులు రంగారావు,రాజశేఖర్ బీసీ నాయకులు వెంకటనారాయణ దాయక తదితరులు పాల్గొన్నారు.

## పక్క రాష్ట్రాలకు సైతం నేరుగా ఫోన్లు చేస్తున్నాం

– ఈవో హరి కృష్ణ కుమార్



**విస్సన్నపేట,మార్చి 7 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో స్వర్ణ గ్రామపంచాయతీ లక్ష్యంగా జీరో ఇంటి పన్ను సాధించేందుకు పక్క రాష్ట్రాలకు సైతం సమాచారం ఇచ్చి సొమ్ములు జమ చేస్తున్నట్లు ఈవో ఈవో హరికృష్ణ కుమార్ తెలియజేశారు. అదే సమయంలో సుదీర్ఘకాలంగా ఇంటి పన్నుల ( యాజమాన్య సవరణ ) పేర్లు మారని వారసులకు యుద్ధ ప్రాతిపదికన చట్ట పరిధిలో పేరు మార్పులు చేసి అర్హత కలిగిన వారికి నూతన ఇంటి పన్ను రసీదులు అందించే ప్రక్రియకు శ్రీకారం చుట్టామన్నారు.

## బ్లేడ్ బ్యాచ్ హల్చల్..





**పెనుగంచిప్రోలు,మార్చి 7 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు శ్రీ తిరుపతమ్మ అమ్మవారి చిన్న తిరునాళ్ల మహోత్సవం లో బ్లేడ్ బ్యాచ్ హల్చల్. గుంటూరు జిల్లాకు చెందిన పొలపాల రాజు నిద్రిస్తున్న సమయంలో గుర్తుతెలియని వ్యక్తి బ్లేడ్ తో పీక, మొఖం పై గాయపరచగా సమాచారం అందుకున్న పోలీస్ లు తక్షణమే 108 లో మెడికల్ క్యాంపు వద్దకు తీసుకొచ్చి ప్రథమ చికిత్స చేసినా అనంతరం వారిని పెనుగంచిప్రోలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పెనుగంచిప్రోలు ఎస్ఐ అర్జున్ తెలిపారు..

## చంపాపేట డివిజన్ సమస్యల పరిష్కారం మరియు అభివృద్ధికి హామీ.

- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి.



**ఎల్బీనగర్/ వార్తప్రభ(మార్చి 7):**చంపాపేట డివిజన్ పరిధిలోని పద్మనగర్,న్యూ పద్మనగర్ కాలనీలలో స్థానిక నాయకులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు.అనంతరం ఉదయ్ నగర్,సామ సరస్వతి కాలనీ,క్రాంతి నగర్,ఎం.ఆర్.ఆర్. కాలనీ వాసులతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా కాలనీవాసులు బాక్స్ డ్రైన్స్ నిర్మాణ పనులు తుదిదశకు చేరుకోవడం,సీ.సీ.రోడ్లు మంజూరు చేయడంపై ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు.సబ్ రోడ్లలో ఎత్తుపల్లాలు సరిచూసి రోడ్లు వేయాలని,రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాలను పక్కకు జరిపిన తర్వాత పనులు చేపట్టాలని కోరారు.ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. బాక్స్ డ్రైన్స్ పనులు దాదాపు 95 శాతం పూర్తయ్యాయని, మిగిలిన పనులు త్వరలో పూర్తి చేసి అవసరమైన చోట సీ.సీ. రోడ్లు, సీసీ కెమెరాలు తదితర అభివృద్ధి పనులు దశలవారీగా చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాంగ్ సైడ్ డ్రైవింగ్, ట్రాఫిక్ సమస్యలు తగ్గించేందుకు బారియర్ల ఏర్పాటు




**శేరిలింగంపల్లి,మార్చి 7 (వార్తాప్రభ):** మియాపూర్ ఎక్స్ రోడ్ వద్ద రాంగ్ సైడ్ డ్రైవింగ్‌ను అరికట్టడం మరియు ట్రాఫిక్‌ను సజావుగా కొనసాగించేందుకు ట్రాఫిక్ పోలీసులు క్రాస్ బారియర్లను ఏర్పాటు చేశారు.కేపీహెచ్‌బీ వైపు వెళ్లే మియాపూర్ ఎక్స్ రోడ్ వద్ద, అలాగే ఆల్విన్ ఎక్స్ రోడ్ నుంచి చందానగర్ వైపు వెళ్లే మార్గంలో ఈ బారియర్లు ఏర్పాటు చేసినట్లు మియాపూర్ ట్రాఫిక్ ఎస్‌హెచ్‌ఓ తెలిపారు.ఈ చర్యతో రాంగ్ సైడ్ డ్రైవింగ్ తగ్గి, ట్రాఫిక్ సమస్యలు కొంతవరకు తగ్గే అవకాశముందని పోలీసులు పేర్కొన్నారు. అలాగే వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ సహకరించాలని కోరారు.

## మహిళలు అన్ని రంగాలలో మరింతగా ఎదగాలి

కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి,మార్చి 7 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి డివిజన్ సురభి కాలనీలోని ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కార్యక్రమం నిర్వహించారు.కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వివిధ రంగాల మహిళలను శాలువాలతో సత్కరించారు.మహిళల సామాజిక,ఆర్థిక,రాజకీయ సాధనలను గుర్తించి గౌరవించే రోజే మహిళా దినోత్సవమని కార్పొరేటర్ తెలిపారు. మహిళలు అన్ని రంగాలలో మరింతగా ఎదగాలని ఆయన అభిలాష వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,ఉపాధ్యాయులు, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భక్తులను ఆకట్టుకున్న కూచిపూడి నృత్యార్చన



**శేరిలింగంపల్లి,మార్చి 7 (వార్తాప్రభ):**అన్నమయ్యపురంలో పద్మశ్రీ డా. శోభారాజు ఆధ్వర్యంలో ప్రతి శనివారం నిర్వహిస్తున్న అన్నదానం--అన్నమ స్వరార్చన కార్యక్రమంలో భాగంగా శనివారం భక్తులకు అన్నదాన ప్రసాదం వితరణ జరిగింది.అనంతరం పారాయణ కార్యక్రమం నిర్వహించగా, కూచిపూడి నృత్యార్చన భక్తులను ఆకట్టుకుంది.హైదరాబాద్‌కు చెందిన నృత్యాంజలి కూచిపూడి కళానిలయం గురువు జ్ఞానేశ్వరి హట్టి మార్గదర్శకత్వంలో శిష్యులు వివిధ నృత్యాంశాలను ప్రదర్శించారు.అలాగే సాయి అభినయ కూచిపూడి కళాక్షేత్రం, మేడిపల్లి నాట్య గురువు సంధ్యారాణి శివలంక శిష్యులు కూడా నృత్య ప్రదర్శనలు అందించారు.ఈ సందర్భంగా కళాకారులను పద్మశ్రీ డా. శోభారాజు,సంస్థ మేనేజింగ్ ట్రస్టీ డా. నందకుమార్ జ్ఞాపికలతో సత్కరించారు. కార్యక్రమం మంగళహారతి, ప్రసాద వితరణతో ముగిసింది.

# న్యాయవాదుల పోరాటం సామాన్యుల కోసం!!

● సీఐని సస్పెండ్ చేసే వరకు వెనక్కి తగ్గేది లేదు ● ఎమ్మెల్యే మౌనం వెనుక మర్మమేంటి?● న్యాయపోరాటం తప్పకుండా ఫలిస్తుంది ● నిరసనలకు బిఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతు ● వ్యాళ్ల హరీష్ రెడ్డి



**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 7 (వార్తాప్రభ ప్రతినిధి)**న్యాయవాదుల పోరాటం సామాన్యుల కోసం అని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు శనివారం గోదావరిఖనిలో న్యాయవాదులు చేపట్టిన నిరసన దీక్షలు మూడవ రోజుకు చేరుకోగా, ఈ పోరాటానికి వ్యాళ్ల హరీష్ రెడ్డి సంఘీభావం ప్రకటించి మద్దతుగా నిలిచారు. న్యాయం కోసం న్యాయవాదులు చేస్తున్న ఈ పోరాటం ఖచ్చితంగా ఫలిస్తుందని, వృత్తి ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. చట్టాన్ని గౌరవించాల్సిన పోలీసు అధికారులు నిరంకుశంగా వ్యవహరించడం సరికాదని, గోదావరిఖని 1టౌన్ సీఐపై ఉన్న ఆరోపణల నేపథ్యంలో ఆయనను తక్షణమే సస్పెండ్ చేయాలని హరీష్ రెడ్డి డిమాండ్ చేశారు. విధుల్లో ఉండి సామాన్యుల పట్ల, న్యాయవాదుల పట్ల దురుసుగా ప్రవర్తించే అధికారులపై ప్రభుత్వం, ఉన్నత స్థాయి పోలీసు అధికారులు కఠినమైన చర్యలు తీసుకోవాలని, అప్పుడే వ్యవస్థపై ప్రజలకు నమ్మకం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. స్థానిక ఎమ్మెల్యే ఈ విషయంలో కనీసం స్పందించకపోవడం గమనార్హమని, ప్రజా సమస్యలపై బాధ్యతాయుతంగా వ్యవహరించి తన వైఖరిని తెలియజేయాలని ఆయన సూచించారు. న్యాయవాదుల ఆవేదనను ప్రభుత్వం గుర్తించే వరకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, తక్షణమే సీఐపై చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేయాలని ఆయన గట్టిగా డిమాండ్ చేశారు.

# చెత్త బయట పడేస్తే రూ. 500 జరిమానా!!

● క్లీన్ అండ్ గ్రీన్ రామగుండమే లక్ష్యం ● రూ. 40 చెల్లించండి.. ఇంటి వద్దే చెత్త ఇవ్వండి ● వీధి దీపాలపై ప్రత్యేక దృష్టి ● వైద్యం అందకపోతే ఫిర్యాదు చేయండి ● రామగుండం మేయర్ మహంకాళి స్వామి






**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 7 (వార్తాప్రభ ప్రతినిధి)**ప్రజలు చెత్త బయట పడేస్తే రూ. 500 జరిమానా విధిస్తామని రామగుండం మేయర్ మహంకాళి స్వామి హెచ్చరిక చేశారు. ఈ మేరకు శనివారం రామగుండం నగరంలో "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా మేయర్ మహంకాళి స్వామి పలు డివిజన్లలో పర్యటించి పారిశుద్ధ్య పనులను ముమ్మరం చేశారు. 49వ డివిజన్ మార్కండేయ కాలనీలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి నాలా పూడికతీత పనులను పరిశీలించిన మేయర్, చెత్తను రోడ్లు, కాలువల్లో వేసే వారికి రూ. 500 జరిమానా విధిస్తామని హెచ్చరించారు. కేవలం రూ. 40 చెల్లిస్తే ఇంటి వద్దకే వచ్చి చెత్త సేకరిస్తారని, ప్రజలు సహకరించాలని కోరుతూ, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆశయాలకు అనుగుణంగా క్లీన్ అండ్ గ్రీన్ రామగుండంగా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. అనంతరం 47వ డివిజన్ బాలాజీ నగర్‌లో పర్యటించి, ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు ఇవ్వాలని, వీధి దీపాల సమస్యలు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించడమే కాకుండా, స్వయంగా చీపురు పట్టి శుభ్రం చేస్తూ ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. అలాగే 58వ డివిజన్ అడ్డగుంటపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ప్రారంభించి, రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచిస్తూ, వైద్య సేవల్లో ఏవైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, స్థానిక కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొని పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించారు.

# జీరో మాల్.. జీరో దందా!!

● మొబైల్ యాక్సెసరీస్ షాపుల మాయాజాలం ● కస్టమర్ల జేబులకు చిల్లు ● ప్రభుత్వానికి పన్ను గండి ● స్క్రీన్ గార్డ్ ఏ 300.. పౌచ్ ఏ 150 ● నిలువునా దోచుకుంటున్న మొబైల్ గూడ్స్ షాపులు ● నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న జీఎస్టీ అధికారులు ● తనిఖీలు ఎప్పుడు? చర్యలు ఏవి? ● రికార్డుల్లో నిల్..... గల్లా పెట్టెలో ఫుల్






**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 7 (వార్తాప్రభ ప్రతినిధి)**ప్రస్తుత డిజిటల్ యుగంలో స్మార్ట్‌ఫోన్ అనేది మనిషికి నిత్యావసర వస్తువుగా మారింది. దీన్నే ఆసరాగా చేసుకున్న మొబైల్ విడిభాగాల విక్రయదారులు "జీరో మాల్.. జీరో దందా" పేరుతో అక్రమ సామ్రాజ్యాన్ని నడుపుతున్నారు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో ఉన్న మొబైల్ గూడ్స్ షాపులు మాయాజాలానికి అడ్డాగా మారి, అటు కస్టమర్ల జేబులకు చిల్లులు పెడుతూ, ఇటు ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులను ఎగ్గొడుతూ కోట్లు గడిస్తున్నాయి. వినియోగదారులు ఏ వస్తువు కొన్నా, ఎన్ని వేల రూపాయలు ఖర్చు చేసినా ఒక్క రూపాయి బిల్లు కూడా ఇవ్వకపోవడం ఇక్కడి విచారకరం. అసలు అమ్మకాలు జరిగినట్లు రికార్డుల్లో చూపించకపోవడంతో ప్రభుత్వ ఖజానాకు రావాల్సిన భారీ జీఎస్టీ (గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్) ఆదాయానికి గండి పడుతోంది. పన్ను అధికారుల కళ్లు గప్పి సాగిస్తున్న ఈ దందాలో అంతా 'క్యాష్' వ్యవహారమే నడుస్తోంది.ధరల విషయానికొస్తే, ఈ షాపుల నిర్వాహకులు సాగిస్తున్న దోపిడీ సామాన్యుడిని విస్మయానికి గురి చేస్తోంది. హోల్‌సేల్ మార్కెట్‌లో కేవలం 20 నుండి 30 రూపాయలకు లభించే సాధారణ స్క్రీన్ గార్డులను కస్టమర్లకు 150 రూపాయల వరకు అంటగడుతున్నారు. ఇక ట్రెండింగ్‌లో ఉన్న కర్వ్ డిస్ప్లే స్క్రీన్ గార్డుల ధర అయితే ఆకాశాన్ని తాకుతోంది. 50 రూపాయల లోపు ఉండే వీటిని 300 రూపాయల నుండి 500 రూపాయల వరకు వసూలు చేస్తూ బాధితులను నిలువునా దోచుకుంటున్నారు. అదేవిధంగా కేవలం 20 రూపాయలకే దొరికే రంగురంగుల మొబైల్ పౌచులను కస్టమర్ల ఇష్టాన్ని బట్టి 100 నుండి 200 రూపాయల వరకు విక్రయిస్తున్నారు. ఇంత బహిరంగంగా మోసం జరుగుతున్నా, వాణిజ్య పన్నుల శాఖ అధికారులు అలాగే జీఎస్టీ ఇంటెలిజెన్స్ విభాగం ఎందుకు మౌనంగా ఉందో అర్థం కావడం లేదని బాధితులు వాపోతున్నారు. నాణ్యత లేని వస్తువులను అధిక ధరలకు అమ్ముతూ, వారంటీ అడిగితే ముఖం చాటేసే ఈ నిర్వాహకులపై ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి, మొబైల్ యాక్సెసరీస్ షాపుల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, పక్కా బిల్లులు జారీ చేయని యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ అక్రమ దందాను అరికట్టకపోతే సామాన్యుడు మరింత దోపిడీకి గురయ్యే ప్రమాదం ఉంది అనేది జగమెరిగిన సత్యం.

## శిల్పారామం లో అలరించిన వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు





**మాదాపూర్,మార్చి 7 (వార్తాప్రభ):**మాదాపూర్ శిల్పారామంలో నిర్వహిస్తున్న వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శనివారం భరతనాట్యం,కూచిపూడి నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.కుమారి శాయశ్రీ పాటిల్ భరతనాట్య ప్రదర్శనలో శాంకరి శాంగురు,కాలాయి తుకి ,కల్యాణ రామ,భాగ్యదా లక్ష్మి అంశాలను ఆవిష్కరించి మెప్పించారు.అలాగే స్వరాంజలి డాన్స్ అకాడమీ నాట్య గురువు వర్ష రెడ్డి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో ముదకరత మోదకం,భో శంభో,కాళీ కౌతం, అష్టలక్ష్మి,అయిగిరి నందిని, దశావతారం వంటి అంశాలను ప్రదర్శిం చారు.రమ్య,నికిత,శ్రీకరీ, వర్షిత,శ్రీనిక, సంజన,సింధూజ ,శ్రీనిధి తదితరులు నృత్యాలతో ప్రేక్షకులను అలరించారు.



## ఎస్ బి ఐ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**మల్కాజిగిరి :మార్చి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వెస్ట్ మల్కాజ్ గిరి ఎస్ బి ఐ బ్రాంచ్ లో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో విజయలక్ష్మి, తార, పద్మ, లలిత, శోభారాణి, సాయి లత, హాజ్రా సఈద్ తదితరులు పాల్గొన్నారు.

# వార్తా ప్రభ
# హైదరాబాద్

## పరిసరాల పరిశుభ్రతే ప్రగతికి సోపానం!!

● స్వచ్ఛ లింగాపూర్ లక్ష్యంగా పాలన ● ప్లాస్టిక్ రహిత డివిజన్‌గా తీర్చిదిద్దుదాం ● అభివృద్ధిలో 29వ డివిజన్‌ను అగ్రభాగాన నిలుపుతాం ● కార్పోరేటర్ నిమ్మరాజుల రజిని



**పెద్దపల్లి/ రామగుండం: మార్చి 7 (వార్తాప్రభ ప్రతినిధి)**పరిసరాల పరిశుభ్రతే ప్రగతికి సోపానం అని రామగుండం నగరపాలక సంస్థ 29వ డివిజన్ కార్పోరేటర్ నిమ్మరాజుల రజిని అన్నారు. ఈ మేరకు శనివారం డివిజన్ లోని ప్రభుత్వ పాఠశాలలో శానిటేషన్ కార్యక్రమం ప్రారంభం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా జరిగిన ఈ కార్యక్రమంలో, పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని కార్పోరేటర్ పిలుపునిచ్చారు. ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలని, చెత్తను రోడ్లపై వేయకుండా కేవలం మున్సిపల్ వాహనాలకే అందించాలని ఆమె ప్రజలను కోరారు. పాఠశాల నుండే ఈ మార్పు మొదలవ్వాలనే ఉద్దేశంతో తొలి కార్యక్రమాన్ని ఇక్కడ చేపట్టామని, డివిజన్‌ను అభివృద్ధిలో అగ్రభాగాన నిలుపుతానని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. పట్టణం నుండి దేశం వరకు అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే పరిశుభ్రత పాటించడం పౌరుల బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ మంగ, సూపర్వైజర్ సోమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ, ఆర్.పి.లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. ప్రజలందరి సహకారంతో లింగాపూర్‌ను ఆదర్శవంతమైన 'స్వచ్ఛ లింగాపూర్'గా తీర్చిదిద్దుతామని కార్పోరేటర్ ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు.

## స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తా : బండి రమేష్





**కూకట్ పల్లి మార్చ్ 7(వార్తాప్రభ):**వసంత నగర్ డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తానని టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ బండి రమేష్ అన్నారు. శనివారం డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలను తెలుసుకునేందుకు ఆయన సాయి నగర్, సర్దార్ పటేల్ నగర్, భగత్ సింగ్ నగర్ లలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కిలారు శ్రీనివాస్ బాబు, చావా శ్రీనివాసరావులు స్థానికంగా నెలకొన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ వసంత నగర్ డివిజన్ ను సమస్యలు లేని డివిజన్ గా అభివృద్ధి చేయడానికి తనవంతు కృషి చేస్తానని స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రస్తుతం తన దృష్టికి వచ్చిన సమస్యలను అధికారులతో చర్చించి త్వరితగతిన పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ ను కాంగ్రెస్ నాయకులు కిలారు శ్రీనివాస్ బాబు, చావా శ్రీనివాసరావులు శాలువా కప్పి, పుష్పగుచ్చాలతో ఘనంగా సన్మానించారు. ఈ పాదయాత్రలో టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొప్పిశెట్టి దినేష్ కుమార్,గాలి బాలాజీ, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, సాయిబాబు చౌదరి, నవీన్, సురేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కిలారు శ్రీనివాస్ బాబు, చావా శ్రీనివాసరావు, నాయకులు గంధం రాజు, దేశల్, రంగమోహన్, గోపాల్ చౌదరి,శివ చౌదరి, మధు, రామకృష్ణ, వినోద్, రవి కొంగర,సుధాకర్, నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ సభ్యులు, టెంపుల్ కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాళ్లు, డివిజన్ మహిళా అధ్యక్షురాళ్లు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యు ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్ సి సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, సేవ్ దళ్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## మోడీ మంత్రి వర్గంలోకి జనసేన...ఎవరికి చాన్స్ ?

కేంద్రంలో నరేంద్ర మోడీ మంత్రివర్గం విస్తరణకు కౌంట్ డౌన్ స్టార్ట్ అయింది. అన్నీ కుదిరితే తొందరలోనే మంత్రి వర్గాన్ని విస్తరించాలని ప్రధాని చూస్తున్నారు అని వార్తలు వస్తున్నారు. ఇప్పటికే బీహార్ సీఎం గా ఉన్న నితీష్ కుమార్ రాజ్యసభకు వెళు న్నారు. ఆయన వెయిటింగ్ సెంట్రల్ మినిస్టర్ గా ప్రచారంలో ఉంది. ఇక ఏపీ నుంచి కూడా కేంద్ర మంత్రివర్గంలో మరో బెర్త్ కన్ ఫర్మ్ అవుతుందని అంటున్నారు. ఆ చాన్స్ కచ్చితంగా జనసేనకే అని పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది. చాశ్రీంశీ ఇదిలా ఉంటే ప్రస్తుతం ఏపీ నుంచి ముగ్గురు కేంద్ర మంత్రులు ఉన్నారు. అందులో రెండు టీడీపీకి ఉన్నాయి. టీడీపీకి ఒక కేబినెట్ ఒక సహాయ మంత్రి పదవి దక్కింది. మరో సహాయ మంత్రి పదవి బీజేపీకి ఇచ్చారు. ఇక కూటమిలో కీలక మిత్రుడుగా ఉన్న జనసేనకు ఒక కేంద్ర మంత్రి పదవి ఇవ్వాల్సి ఉంది అని అంటున్నారు. 2024 జూన్ 9న ఏర్పాటు అయిన మోడీ మంత్రివర్గంలో దాదాపుగా మిత్రులు అందరికీ కేంద్ర బెర్తులు దక్కాయి. ఒక ఎంపీ ఉన్న వారికి కూడా మంత్రి పదవి ఇచ్చారు. అలాంటిది జనసేనకు మొదటి విడతలోనే ఇవ్వాలి. కానీ జనసేన అప్పుడు కోరుకోలేదని చెబుతారు. అయితే ఈసారి మాత్రం జనసేనకు కేంద్ర మంత్రి పదవి పక్కా అని వార్తలు వస్తున్నాయి. ఇక జనసేనకు ఇద్దరు ఎంపీలు ఉన్నారు. మచిలీ పట్నం నుంచి వల్లభనేని బాలశౌరి ఒకరు, ఆయన మూడు సార్లు ఎంపీగా గెలిచిన సీనియర్ మోస్ట్ లీడర్. ఆయన బలమైన సామాజిక వర్గానికి చెందిన వారు, పైగా అనుభవం ఉంది. దాంతో ఆయనకు చాన్స్ ఇస్తారా అన్న చర్చ అయితే బాగా వస్తోంది. ఇక జనసేనకు చెందిన మరో ఎంపీ కాకినాడ నుంచి గెలిచిన ఉదయ్ శ్రీనివాస్. ఆయన తొలిసారి గెలిచారు. అయితే ఇవ్వాలని అనుకుంటే ఆయనకు కూడా చాన్స్ ఉండొచ్చు అని అంటున్నారు. ఈ ఇద్దరూ కాకుండా జనసేనకు జూన్ లో జరిగే రాజ్యసభ ఎన్నికల్లో ఒక సీటు కచ్చితంగా దక్కబోతోంది. దాంతో రాజ్యసభ ద్వారా జనసేన ఎంపీగా ఎవరు వస్తారు అన్నది అయితే తెలియదు. కానీ ప్రచారంలో ఉన్న పేరు అయితే లింగమనేని రమేష్ అని అంటున్నారు. ఒకవేళ ఆయన అయితే ఆయనకు కూడా కేంద్ర మంత్రి పదవికి అవకాశం ఉండొచ్చు అని అంటున్నారు. ఇక ఏపీలో రెండు కేంద్ర మంత్రి పదవులు ఉన్న టీడీపీకి మరో కేంద్ర మంత్రి పదవి ఇస్తారు అని ప్రచారం సాగుతోంది. ఈసారి కనుక చాన్స్ ఇస్తే దానిని సామాజిక ప్రాంతీయ కోణంలో నుంచి ఆలోచించి రాయలసీమకు ఇస్తారు అని అంటున్నారు. అలాగే మహిళా ఎంపీకి ఈ పదవి దక్కే చాన్స్ ఉందని అంటున్నారు. మరి ఏపీ నుంచి మిత్రులకు 18 మంది ఎంపీలు ఉన్నారు. ఇప్పటికి మూడు మంత్రి పదవులు ఇచ్చారు జనసేనకు ఇస్తే నాలుగు కేంద్ర మంత్రి పదవులు అవుతాయి. అలా కాకుండా అయిదవ కేంద్ర మంత్రి పదవి ఇస్తారా అన్నది అయితే ఒక చర్చ. చూడాలి మరి కేంద్రంలోని బీజేపీ పెద్దలు ఏ రకంగా నిర్ణయం తీసుకుంటారో. కాబోయే మంత్రిగా : ఇక ఏపీ రాజకీయాలు తీసుకుంటే రెండేళ్ళ తరువాత కచ్చితంగా కూటమి ప్రభుత్వం కూడా మంత్రి వర్గాన్ని విస్తరిస్తుంది అని అంటున్నారు. దాంతో బీజేపీకి ఈసారి తప్పనిసరిగా రెండవ బెర్త్ దక్కుతుంది అని అంటున్నారు. ఈ లెక్క తీసుకుంటే బీజేపీ సీనియర్ నేత మాజీ ఏపీ ప్రెసిడెంట్ అయిన సోము వీర్రాజు పేరు బలంగా వినిపిస్తోంది. సోము వీర్రాజు ఆర్ఎస్ఎస్ నుంచి వచ్చిన వారు, కేంద్ర పెద్దలతో మంచి రిలేషన్స్ ఉన్నాయి. ఆయన 2015 నుంచి 2021 దేలకా తొలిసారి ఎమ్మెల్సీగా పనిచేశారు. ఇపుడు మళ్ళీ ఆయన ఎమ్మెల్సీ అయ్యారు. ఇంతటి సీనియారిటీ ఉన్నా అధికార వైభోగాలు అయితే ఏనాడూ ఆయనకు దక్కలేదు, ఫైర్ బ్రాండ్ లీడర్ గా : దాంతో సామాజిక ప్రాంతీయ సమీకరణలు అన్నీ కుదురుతున్న వేళ బీజేపీ ఆర్ఎస్ఎస్ పెద్దల ఆసీస్సులు ఉన్న క్రమంలో సోము వీర్రాజుకు మంత్రి పదవి దక్కడం ఖాయమని అంటున్నారు. బీజేపీలో ఫైర్ బ్రాండ్ లీడర్ గా ఉన్న సోముకు కనుక పదవి ఇస్తే కూటమిని మరింత గట్టిగా వెనకేసుకుని వచ్చే మంచి మిత్రుడు దొరుకుతారు అని కూడా అంటున్నారు. మొత్తం మీద చూస్తే రానున్న కాలంలో జరిగే మంత్రి వర్గ విస్తరణలో అటు జనసేనకు కేంద్రంలో చాన్స్ వస్తే ఇటు ఏపీలో సోము వీర్రాజు మంత్రి అవుతారు అని గట్టిగా వినిపిస్తున్న మాటగా ఉంది.

### సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హామీ .



ఎల్బీనగర్/వార్తప్రభ(మార్చి 7):ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో "ప్రజా పాలన – – ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా ఇబ్రహీంపట్నం మండలం పోచారం గ్రామం మరియు ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. గ్రామస్థులు రైస్ మిల్, ప్లైవుడ్ ఫ్యాక్టరీల వల్ల ఏర్పడుతున్న కాలుష్య సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా అధికారులు బాధ్యతగా పని చేయాలని సూచించారు. అలాగే గ్రామాల్లో అండర్ డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం, క్రమం తప్పకుండా శానిటేషన్ పనులు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## పెద్దలను గౌరవించాలి!



గౌరవించు పెద్దలను
చక్కదిద్దు బ్రతుకులను
మీరకూడదు మాటలను
దాటరాదు హద్దులను
చేయాలోయ్! సేవలను
పంచాలోయ్! ప్రేమలను
పెద్దవారి మార్గంలో
పొందాలోయ్!శుభములను
విరచరాదు మనసులను
నుడవరాదు బూతులను
కడు శ్రేష్ఠ ప్రవర్తనతో
మెలగాలి పరివర్తనతో
చూపరాదు గర్వమును
పొందరాదు పతనమును
వినయ విధేయతలతో
ఉండాలి మంచితనంతో

**-గద్వాల సోమన్న,**
గణితోపాధ్యాయుడు,
ఎమ్మిగనూరు,
సెల్ :9966414580

# కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం : మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న





**విజయవాడ పశ్చిమ మార్చి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్రంలో పాలన సాగిస్తున్న టిడిపి, బిజెపి, జనసేన కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న అన్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 50వ డివిజన్ గొల్లపాలెం గట్టు రోడ్డులో పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) ఆదేశాల మేరకు ప్రజా దర్బార్ కార్యాక్రమాన్ని శనివారం నిర్వహించారు. అధికారులు, టిడిపి నాయకులు, పలువురు ప్రజా ప్రతినిధులు ప్రజల నుంచి నేరుగా విజ్ఞాపనలు స్వీకరించి ఆయా సమస్యల పరిష్కారంకు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న స్వయంగా ప్రజల నుంచి సమస్యలతో కూడిన వినతి పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా బుద్దా వెంకన్న మాట్లాడుతూ....పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ చొరవతో పశ్చిమ నియోజకవర్గంలో ప్రజల ముంగిట్లోకే ప్రజా ప్రభుత్వం వచ్చిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో పార్టీ అధిష్టానం సూచనలతో నియోజకవర్గంలోని ప్రతి ప్రాంతంలోనూ ప్రజా దర్బార్ కార్యక్రమాలను ఎంపీ కేశినేని శివనాథ్ ఏర్పాటు చేయించి అన్ని విభాగాలకు చెందిన అధికారులను ప్రజల వద్దకే తీసుకువస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ఆయా సమస్యల పరిష్కారంకు కృషి చేస్తున్నారన్నారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం టిడిపి ప్రభుత్వంలోనే సాధ్యమని ప్రజా దర్బార్‌లు రుజువు చేస్తున్నాయన్నారు.ప్రజా దర్బార్‌ను ప్రజలంతా వినియోగించుకుని తమ సమస్యలను అధికారులకు, ప్రజా ప్రతినిధులకు నేరుగా అందిస్తున్నారన్నారు. అధికారులు సైతం తక్షణమే స్పందిస్తూ సమస్యల పరిష్కారంకు చర్యలు తీసుకుంటున్నారని బుద్దా వెంకన్న తెలిపారు. రాష్ట్ర సంక్షేమం, ప్రజలకు సుపరిపాలన టిడిపి ప్రభుత్వం మాత్రమే అందించగలదన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో..... 52వ డివిజన్ కార్పొరేటర్ ఉమ్మడి చంటి , ఎన్టీఆర్ జిల్లా టిడిపి కార్యదర్శి పిల్లా శీను, ఎన్టీఆర్ జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు సోలంకి రాజు, ఎస్సీ సెల్ సీనియర్ నాయకులు కామా దేవరాజ్, పేటేటి రాజమోహన్ , మైలపల్లి రాజు, టిడిపి సీనియర్ నాయకులు పీత బుజ్జి బంక నాగమణి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పాల మాధవ , 50 డివిజన్ అధ్యక్షురాలు కొప్పుల అరుణ శ్రీ , డివిజన్ ప్రధాన కార్యదర్శి కాళ్ళ ఈశ్వరరావు , కో క్లస్టర్ కొప్పుల గంగాధర్ రెడ్డి , బూత్ కన్వీనర్ వీర్ల వాసు యాదవ్, డివిజన్ కమిటీ నాయకులు కందుబోతు శ్రీను , యూనిట్ ఇంచార్జ్ నాగిరికంటి రమాదేవి, 144బూత్ కన్వీనర్ షేక్ మోబినా ,142బూత్ కన్వీనర్ పీత మోహన్ రావు, కొండపు బుజ్జి , వాణిజ్య విభాగం నాయకులు ధనేకుల నాని , తెలుగుయువత అధ్యక్షుడు మాధవ, ఐటీడీపి అధ్యక్షులు చైతన్య , ప్రధాన కార్యదర్శి రమేష్, శంకర్ యాదవ్, పశ్చిమ నియోజకవర్గం తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి పితాని పద్మ ,టిఎన్‌టీయూసి వైస్ ప్రెసిడెంట్ యర్రంశెట్టి పద్మ, కోడెబోయిన స్రవంతి , పుప్పాల దుర్గ మల్లేశ్వరి , పట్నాల భార్గవి, ఐ టి డి పి నాయకురాలు పి ప్రియాంక , కామాక్షి , 52 డివిజన్ ప్రెసిడెంట్ ఈగల్ సాంబ , 53 డివిజన్ ప్రెసిడెంట్ నందే విజయలక్ష్మి, 49 డివిజన్ ప్రెసిడెంట్ బడుగు వెంకన్న , 51 డివిజన్ ప్రెసిడెంట్ కుంచం దుర్గారావు , బాలకృష్ణ , విజయ్ , శ్రీనివాసరావు , బోస్ బాబు, నమ్మి బాను , వడ్డాది రమణ, వడ్డాది నరేష్ , భోగవల్లి నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

### ఆదివారం భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున, భక్తుల

# సౌకర్యార్థం అదనపు వసతులు ఏర్పాటు

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ పశ్చిమ మార్చి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆదివారం సెలవు దినమైనందున మహా కుంభాభిషేకానికి వచ్చే భక్తులు ఎక్కువ సంఖ్యలో ఉండే అవకాశాలు ఉన్నందున విజయవాడ నగరపాలక సంస్థ వారు కల్పించే వసతుల్లో ఎటువంటి లోటు లేకుండా భక్తుల సౌకర్యార్థం అదనపు వసతులు ఏర్పాటు చేశామని కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. శనివారం ఉదయం వన్ టౌన్, వినాయకుని గుడి, కృష్ణవేణి ఘాట్, భవాని ఘాట్, పున్నమిఘాట్, కెనాల్ రోడ్డు, అజిత్ సింగ్ నగర్, గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆదివారం రోజు భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున, త్రాగునీటి సౌకర్యములలో మరిన్ని వాటర్ బాటిళ్లను పెంచాలని, స్టాక్ పాయింట్లలో వాటర్ స్టాక్ ను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, స్టాక్ నుండి త్రాగునీటి వాటర్ పాయింట్లకు ఏమాత్రం ఆలస్యం లేకుండా ఎప్పటికప్పుడు పంపిస్తుండాలని కమాండ్ కంట్రోల్ రూమ్ సహాయంతో నివేదికను తీసుకొని వాటర్ పాయింట్లలో వాటర్ బాటిళ్ళ సంఖ్య తగ్గిన వెంటనే స్టాక్ పాయింట్ల నుండి వాటర్ బాటిల్స్ తెప్పించుకునేటట్లు అధికారులు పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తాత్కాలిక మరుగుదొడ్లను నిర్ణీత సమయంలోనే కాకుండా భక్తుల రద్దీ దృష్టిలో పెట్టుకొని, దానికి తగ్గట్టుగా అవసరమైనప్పుడల్లా పరిశుభ్రంగా ఉంచుతూ ఎటువంటి అపరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించకుండా ఎప్పటికప్పుడు చూసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# సాంస్కృతిక పోటీల్లో కెబిఎన్ కు పతకాల పంట



**విజయవాడ పశ్చిమ, మార్చి 7:(వార్తా ప్రభ ప్రతినిధి)**వివిధ విద్యాసంస్థలు నిర్వహించిన అంతర్ కళాశాలల సాంస్కృతిక పోటీల్లో తమ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి అనేక పతకాలు సాధించినట్లు కెబిఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి చెప్పారు. శనివారం కాలేజీలో నిర్వహించిన అభినందన సభలో ఆమె మాట్లాడుతూ ఆంధ్ర లొయోలా కళాశాల 'గ్రాంకినోస్' పేరిట నిర్వహించిన షార్ట్ ఫిల్మ మేకింగ్ పోటీల్లో తమ విద్యార్థులు కె.దేవరాజు, ఎ.ఆనంద్, షేక్ ఇర్ఫాన్, ఎండి. అబ్దుల్ రజాక్ ద్వితీయ బహుమతి సాధించారన్నారు. పి.వి.పి సిద్ధార్థ కాలేజీ 'సితార 2కె26' పేరిట నిర్వహించిన బిజినెస్ క్విజ్ పోటీల్లో తమ కళాశాల ఎం.బి.ఎ విద్యార్థులు ద్వితీయ బహుమతి పొందినట్లు చెప్పారు. నేషనల్ సైన్స్ డే సందర్భంగా కృష్ణా విశ్వవిద్యాలయం క్యాంపస్ లో నిర్వహించిన సైన్స్ ఎక్స్ పో మైక్రోబయాలజీ విభాగంలో ద్వితీయ బహుమతి, కెమిస్ట్రీ విభాగంలో ప్రథమ, తృతీయ బహుమతులు, ఫిజిక్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగంలో వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించి క్లీన్ స్విప్ చేసారని చెప్పారు. హిందూ హై స్కూల్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ పరిపూర్ణ వికాసం సాధించే దిశగా విద్యార్థులను కల్చరల్, అకడమిక్ యాక్టివిటీస్ లో ప్రోత్సహించటానికి తమ కళాశాల మొదటి ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. వైస్ ప్రిన్సిపాల్, డ్రమటిక్ అసోసియేషన్ కన్వీనర్ డాక్టర్ కె.రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, డ్రమటిక్ అసోసియేషన్ కో ఆర్డినేటర్ శేషుమణి తదితరులు పాల్గొన్నారు.

### బధిరుల జాతీయ క్రికెట్ ఛాంపియన్‌షిప్‌లో

## ప్రతిభ చాటిన నాగూర్ పాషా



**ఇబ్రహీంపట్నం, మార్చి 07 (వార్తా ప్రభ ప్రతినిధి)** :చెన్నై స్టేడియంలో జరిగిన బధిరుల క్రికెట్ టోర్నమెంట్లో నేషనల్ మెన్స్ క్రికెట్ ఛాంపియన్‌షిప్ ఫర్ ది డెఫ్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టు అద్భుత ప్రదర్శన కనబరిచింది. ఈ జట్టులో కొండపల్లి మున్సిపాలిటీ ఎన్‌టిటిపిఎస్ ఔట్‌సోర్సి ంగ్ ఉద్యోగి ఎస్.కె. మహమ్మద్ నాగూర్ పాషా తన ప్రతిభను చాటుకున్నారు. దేశంలోని పాండిచ్చేరి, ముంబై, కోల్కతా, పూణే, తమిళనాడు, అహ్మదాబాద్, హైదరాబాద్ తదితర ప్రాంతాల జట్లతో జరిగిన ఈ జాతీయ స్థాయి పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టు ఫైనల్ వరకు చేరి విన్నర్అప్‌గా నిలిచింది. ఈ టోర్నమెంట్‌లో మొదటి మ్యాచ్ నుండి చివరి ఫైనల్ మ్యాచ్ వరకు నాగూర్ పాషా ప్రతి మ్యాచ్‌లో "మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్" అవార్డును అందుకున్నారు. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ మూడు విభాగాల్లోనూ అత్యుత్తమ ప్రదర్శన చేసి జట్టుకు కీలక పాత్ర పోషించారు. ఫైనల్ మ్యాచ్‌లో కూడా ఆయన అద్భుత ఆటతీరు కనబరచడంతో నిర్వాహకులు ఆయనకు మోస్ట్ వాల్యుబుల్ ప్లేయర్ అవార్డు మరియు మెమెంటో ప్రదానం చేశారు.

### మహిళలు ఆర్థికంగా బలోపేతం కావటం సమాజ అభివృద్ధికి అవసరం -బా.రా.స.చీఫ్ కేటీఆర్





**శేరిలింగంపల్లి,మార్చి 8 (వార్తాప్రభ):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మాజీ మంత్రులు సబిత ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డి,శేరిలింగంపల్లి బీఆర్ఎస్ ఇంచార్జి మాధవరం కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన మహిళలను సన్మానించారు. మహిళలు ఆర్థికంగా బలపడటం సమాజ అభివృద్ధికి అవసరమని కేటీఆర్ అన్నారు. అమ్మాయిలు స్వయంగా తమ కాళ్లపై నిలబడితే వారికి గౌరవం, స్వాతంత్ర్యం పెరుగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## పన్ను వసూళ్ళ ప్రత్యేక డ్రైవ్ లో మొండి బకాయిదారుల ఆస్తులకు జప్తు

**నోటీసులు...నీటి కనెక్షన్ మరియు డ్రైనేజ్ కనెక్షన్ నిలుపుదల**

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**





**విజయవాడ పశ్చిమ మార్చి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నగరపాలక సంస్థ పరిధిలో ఆస్తి పన్ను, ఖాళీ స్థలం పన్ను, నీటి పన్ను మరియు డ్రైనేజి పన్నుల బకాయిలు వసూళ్ళలో భాగంగా మూడు సర్కిళ్ళ పరిధిలో పన్నుల వసూళ్ళ డ్రైవ్ నిర్వహిస్తున్నారని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. అందులోభాగంగా ఈరోజు సర్కిల్ -- 1 పరిధిలోని వన్ టౌన్ ,భవానిపురం లో మరియుసర్కిల్-2 పరిధిలోని సీతారామ పురం నందు గల మొండి బకాయిదారులకు మరియు నగరంలోని ఇంకొన్ని ఆస్తులకు జప్తు నోటీసు బానరు అంటించారని. సర్కిల్ -2 పరిధిలో అజిత్ సింగ్ నగర్ ప్రాంతంలో నీటి కనెక్షన్ మరియు డ్రైనేజ్ కనెక్షన్ ను నిలుపుదల చేశారని. 2025-2026 ఆర్థిక సంవత్సరం మార్చి 31, 2026 న ముగియుచున్నందున, విజయవాడ నగరపాలక పరిధిలో రెవిన్యూ వసూళ్ళు 100% చెయవలసిందిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారిచేసినందున, రానున్న రోజులలో పన్నుల వసూళ్ళ డ్రైవు మరింత ఉధృతం చేసి మొండి బకాయీదారుల నుండి ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ కార్పొరేషన్ యాక్టు ననుసరించి పన్నుల వసూళ్ళకు నీటి కుళాయిలు మరియు డ్రైనేజి కనెక్షన్స్ ను తొలగించడంతో పాటు సదరు ఆస్తి బకాయిభవనాలను జప్తు చేస్తామని అన్నారు. కావున విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో పన్నుబకాయిదారులందరు గమనించి వారికిగల బకాయి పన్నులను విజయవాడ నగర పాలక సంస్త కు చెందిన క్యాష్ కౌంటర్లలోపన్నులను చెల్లించి నగర అభివృద్ధికి సహకరించవలసినదిగా కోరారు.

## అనధికార హోర్డింగ్లు, బ్యానర్లు, ఫ్లెక్సీలు, వాల్ పోస్టర్ల తొలగింపు

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**





**విజయవాడ పశ్చిమ మార్చి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అనధికార హోర్డింగ్లు, బ్యానర్లు, ఫ్లెక్సీలు, వాల్ పోస్టర్లను పట్టణ ప్రణాళిక విభాగం ప్రత్యేక డ్రైవ్ లో తొలగిస్తున్నారని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర అన్నారు. శనివారం ఉదయం పటమట, భవానీపురం, సూర్యారావుపేట ప్రాంతాలలో అనధికార హోర్డింగ్లు, ఫ్లెక్సీలు బ్యానర్లు వాల్ పోస్టర్లు తొలగించామని అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర సుందరీకరణను కాపాడుకొనుటకు నగరంలో ప్రభుత్వ మరియు ప్రైవేటు భవనములు/ ప్రహరి గోడలు/ట్రాఫిక్ డివైడర్లు/ కరెంటు పోల్స్/ ట్రాఫిక్ ఇలాండ్స్ / ఫ్లైఓవర్లు/ బ్రిడ్జిలు తదితర ప్రాంతములలో పోస్టర్లను అతికించుట నిషేదం అని కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. ఇకపై ఏదైనా సంస్థల వారు తమ ప్రకటనల నిమిత్తము వాల్ పోస్టర్లను నగరంలో పైన వుదహరించిన విదముగా ఎక్కడైనా అతికించిన యెడల వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకోనబడునని, వారి వద్ద నుండి అనగా ప్రకటన దారులు/ప్రింటింగ్ ప్రెస్ వారి నుండి ఒక లక్ష రూపాయల వరకు గరిష్ట పేనాలిటి వసూలు చేయుబడునని మరియు నగరంలో ఇప్పటికె పైన ఉదహరించిన ప్రాంతములలో పోస్టర్లను అతికించిన మరియు ప్రింటింగ్ చేసిన వారలను గుర్తించటమైనదని, వారందరిపై తదుపరి చర్యలను తెసుకోనుట మరియు క్రిమినల్ కేసులు నమోదుచేయుట జరుగుతుంది అని సదరు ప్రకటన దారులు/ప్రింటింగ్ ప్రెస్ వారికీ గమనించగలరని కమిషనర్ కోరారు.

## మహిళా ఎంపిటిసిలు, మహిళా అధికారులకు ఘనసత్కారం



**కోడూరు, మార్చి 7( వార్తా ప్రభ)** :నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని శనివారం నాడు కోడూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కోడూరు మండలంలోని మహిళా ప్రజా ప్రతినిధులు, మహిళా అధికారులు మహిళా సిబ్బందిని ఎంపీపీ కొండవీటి వెంకట కుమారి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళా ఎంపిటిసి లతోపాటు మహిళా అధికారులను ఆత్మీయంగా సత్కరించి శాలువా కప్పి అందరికీ పెన్నులు అందించారు. ఈ సందర్భంగా మహిళల అందరికీ కూడా అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు కొండవీటి వెంకట కుమారి తెలిపారు. ఎంపీడీవో సుధా ప్రవీణ్ , డిప్యూటీ ఎంపీడీవో కోటేశ్వరరావు, వైస్ ఎంపీపీ ముక్కు వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ లంకే భాస్కర్ తో పాటు పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తీర ప్రాంతంలో కనుమరుగవుతున్న మడ అడవులు

- యథేచ్ఛగా మడ భూములు కబ్జా...
- చోద్యం చూస్తున్న అధికారులు.

**మచిలీపట్నం మార్చి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తీర ప్రాంతంలో మడ అడవులు ప్రాముఖ్యత ఎంతగానో ఉంది. మడ అడవులు తీర ప్రాంతంలో పెట్టని కోట వలె సముద్రం అలలు, తుఫాన్ నుండి తీర ప్రాంతం ను రక్షిస్తాయి. సముద్ర తీర ప్రాంతంలో పెరుగుతున్న మడ అడవులు సముద్రపు అలలను నియంత్రిస్తాయి. సముద్ర తీర ప్రాంతంలో పెరుగుతున్న జీవన వైవిధ్యాన్ని రక్షిస్తాయి. అనేక సముద్ర ప్రాణులకు ఆవాసాలుగా ఉంటున్నాయి. అలాంటి మడ అడవులకు నేడు రక్షణ కరువైంది. సముద్ర తీరం ప్రాంతంలో ఎంతగానో ఉపయోగపడుతున్న సహజ సిద్ధమైన మడ అడవుల ను కబ్జాదారులు యదేచ్ఛగా ఆక్రమించుకుంటున్నారు.మచిలీపట్నం మండలంలో ప్రభుత్వ మడ భూములను కబ్జా చేస్తున్నారు. పెదపట్నం, కానూరు గ్రామంలో ప్రభుత్వ మడ అడవులను నరికి చెరువులుగా మారుస్తున్నారు. రక్షిత మడ అడవులను తొలగిస్తూ యదేచ్ఛగా ఆక్రమణకు పాల్పడుతున్నారు. కబ్జాదారుల వల్ల మడ భూములు కనుమరుగైపోతున్నాయి. రాజకీయ నాయకుల అండదండలతో కబ్జాదారులు మడ భూములను ఆక్రమణలకు పాల్పడుతున్నారని అనేక విమర్శలు వినిపిస్తున్నాయి.బందరు మండలంలో 10, 280 హెక్టార్లు మడ అడవులు ఉన్నట్లు అధికార లెక్కలు చెబుతున్నాయి. అయితే వీటిని కొంతమంది కబ్జాదారులు అక్రమంగా ఆక్రమణలకు పాల్పడుతూ చెరువులుగా మారుస్తున్నారు. ప్రస్తుతం ప్రభుత్వ లెక్కల్లో ఉన్న మడభూములు 50 శాతం కు పైగా ఆ గ్రామాలకు సంబంధించిన నాయకులు ఆక్రములకు పాల్పడ్డారని అనేక ఆరోపణలు ఉన్నాయి. అధికారంలో ఉన్న పార్టీ నాయకులు మడ అడవులను నరికి



చెరువులుగా మార్చి లక్షలు సంపాదిస్తున్నారు. ఇంకొంతమంది నాయకులు మడ అడవులను నరికి చెరువులుగా చేసి వాటిని అమ్ముకొని కోట్ల రూపాయలు దండుకున్నారని విమర్శలు కూడా లేకపోలేదు. ఏది ఏమైనా ప్రభుత్వ లెక్కల్లో ఉన్న మడ అడవులు ప్రస్తుతం సగానికి పైగా ఆక్రమునకు గురైంది అనటంలో సందేహమే లేదు.మచిలీపట్నం మండలంలో మడ అడవులు హాట్ స్పాట్ కేంద్రం గా కొనసాగుతున్నాయి. దాదాపు వందల ప్రాణుల జీవన వైవిధ్యం కలిగిన సంరక్షణ కేంద్రంగా మచిలీపట్నం తీర ప్రాంత మడ అడవులు ఉన్నాయి. మడ అడవులు సంరక్షణ బాధ్యతను జిల్లా అటవీ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు చూసుకోవాలి . మడ అడవులను సంరక్షించడానికి ప్రతిరోజు జిల్లా అటవీశాఖ సిబ్బంది గస్తీ నిర్వహించి ఆక్రమణలకు పాల్పడకుండా చూడాల్సి ఉంది. అయితే జిల్లా అటవీ శాఖ లో సిబ్బంది కొరత తీవ్రంగా వేధిస్తూ ఉండటంతో గస్తీని నిర్వహించడం లేదు. ఉన్న సిబ్బంది కార్యాలయం కు పరిమితం అవుతున్నారు. ఇది అక్రమదారుల పాలిట వరంగా మారింది. దీనిని ఆసరాగా తీసుకొని ఇటీవల కొంతమంది కబ్జాదారులు పెదపట్నం, కానూరు ప్రాంతాలలో మడలను నరికి అక్రమ చెరువులు తవ్వకాలకు పాల్పడుతున్నారు. కబ్జాదారులు మడ అడవుల తొలగింపు పై రెవెన్యూ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అన్న విమర్శలు ఉన్నాయి. మడ అడవులను నరుకుతున్న సమాచారం రెవిన్యూ సిబ్బంది దృష్టికి వచ్చినా వాటిపై చర్యలు లేవు. మడ అడవులను తొలగిస్తున్న వారిపై గాని, నరకడానికి ఉపయోగించిన జెసిబి పై కానీ ఎటువంటి కేసులు నమోదు చేయటంలేదు. మడ అడవులను తొలగిస్తున్న జెసిబిను పట్టుకొని, వదిలేయటం స్థానికంగా తీవ్ర దుమారం రేగుతోంది. ప్రస్తుతం మడ చెట్లు ఉన్న ప్రాంతాన్ని పగలు, రాత్రి తేడా లేకుండా జెసిబి ను ఉపయోగిస్తూ చెరువులను తవ్వేస్తున్నారు. మచిలీపట్నం నార్త్ మండలం లో పెద్దపట్నం, కానూరు, తాళ్లపాలెం, జొన్నల వారి మోడీ,కరగ్రహారం, గిలకలదిండి, బందరు కోట ప్రాంతాలలో ఇప్పటికే కొంతమేర మడ అడవులు కబ్జా అయినట్లు, అస్సలు ప్రభుత్వ లెక్కల లో ఉండాల్సిన మడ అడవులు కంటే సగానికి పైగా ఆక్రమణకు గురైందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎంత మేర ప్రభుత్వ మడ అడవులు ఆక్రమణ జరిగిందో పూర్తిస్థాయిలో అధికారులు సర్వే నిర్వహించాలి. ప్రస్తుతం ఉన్న మడ అడవులను అధికారికంగా ప్రకటించాలి. మడ అడవులను ఆక్రమించుకుని వాటిని చేపలు,రొయ్యలు చెరువులుగా మార్చి కొందరు పెద్దలు అమ్ముకోవడం, లీజుకు ఇస్తున్న వైనం అధికారం లో ఉన్న వారికి తెలియదా? అనే ప్రశ్న అనేక మందిలో కలుగుతోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి మడ అడవులను సంరక్షించాలి. ప్రభుత్వ రికార్డుల్లో ఉన్న మడ అడవులను తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని, అక్రమంగా మడ అడవులను నరికి ,చెరువులుగా మారుస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఆసుపత్రి సూపరింటెండెంట్ లీలా కృష్ణ ప్రసాద్.



**మచిలీపట్నం మార్చి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ క్యాంపు కార్యాలయంలో మచిలీపట్నం ప్రభుత్వ ఆస్పత్రి నూతన సూపరింటెండెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన డా. లీలా కృష్ణ ప్రసాద్ శనివారం మంత్రి కొల్లు రవీంద్రను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే పేద రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న అన్ని వైద్య సదుపాయాలు అర్హులైన పేదలకు పూర్తిస్థాయిలో చేరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యంలో పూర్తిస్థాయిలో రోగులకు అందించాలని కోరారు.

## నిమ్రా దంత వైద్య కళాశాలలో డెంటిస్ట్ డే వేడుకలు



**ఇబ్రహీంపట్నం,మార్చి 07 (వార్తా ప్రభ ప్రతినిధి):**దంతాల ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు నిమ్రా దంత వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సాహిత్య. శనివారం నాడు ప్రపంచ డెంటిస్ట్ డే సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ సాహిత్య మాట్లాడుతూ దంతా ఆరోగ్యంపై అందరు ప్రత్యేక దృష్టి సారించాలని, దంత వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అవగాహన కలిగే విధంగా విద్యార్థినీ విద్యార్థులు చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు.ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు పేపర్ మరియు పోస్టర్ ప్రెజెంటేషన్ నిర్వహించారు. విద్యార్థులు స్కిట్ మరియు డాన్స్ ప్రదర్శనలు ఆకట్టుకున్నారు.

## మహనీయుల త్యాగాలతో మహిళలకు హక్కులు

- న్యాయమూర్తి బాలా త్రిపురసుందరి దేవి
- కెయూ లో మహిళా దినోత్సవ వేడుకలు



**మచిలీపట్నం మార్చి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దేశంలో స్వాతంత్ర్యానికి ముందు నుండే ఎందరో మహనీయుల త్యాగాలతో మహిళలకు హక్కులు లభించాయని అదనపు న్యాయమూర్తి బాల సుందరి దేవి పేర్కొన్నారు. శనివారం కృష్ణా విశ్వవిద్యాలయం మహిళా సాధికారిత విభాగం ఆధ్వర్యములో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. జ్యోతిరావు పూలే దంపతులు, డా. బిఆర్ అంబేద్కర్, రాజరామోహన్ రాయ్, కందుకూరి వీరేశలింగం పంతులు లాంటి మహనీయుల త్యాగాలతో సాంఘిక దురాచారాలు రూపుమాపడం జరిగిందన్నారు. జర్మనీ దేశంలో తొలిసారి మహిళా దినోత్సవం జరుపుకోవడం ప్రారంభమైందన్నారు. రెండవ అదనపు సివిల్ న్యాయమూర్తి దేవస్త దీపికా మాట్లాడుతూ ఎటువంటి ఆర్థికభారం లేకుండా, పోలీస్ కేసులు పెట్టకుండా కూడా నిర్భయంగా మహిళలు న్యాయస్థానం ను ఆశ్రయించవచ్చని చెప్పారు. రాజస్థాన్ రాష్ట్రం లో ఓ మహిళ పోరాటం వల్ల పోష్ చట్టం రూపొందిన విషయాన్ని గుర్తించాలన్నారు. సామాజిక మాధ్యమాల వల్ల చోటు చేసుకుంటున్న దుష్పరిణామాలను విశదీకరించారు.కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకపతి ఆచార్య కె. రాంజీ మాట్లాడుతూ విద్యార్థినిలు తరగతి పాఠాలు వినేందుకే పరిమితం కాకుండా ప్రశ్నించడం అలవాటు చేసుకోవాలన్నారు. పేద విద్యార్థిని ల కోసం కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తున్నా అతికొద్ది మందే వినియోగించుకుంటున్నారు అని చెప్పారు.మహిళా సాధికారిత విభాగం సమన్వయకర్త డాక్టర్ ఎల్. సుశీల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రెక్టర్ ఆచార్య ఎంవి. బసవేశ్వరరావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎన్. ఉష, వన్ స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ అర్చిష్మా, హెల్త్ కేర్ మేనేజ్మెంట్ డైరెక్టర్ మాకాల సత్యనారాయణ తదితరులు ప్రసంగించారు. అనంతరం మహిళా దినోత్సవ వేడుకలు పురస్కరించుకుని నిర్వహించిన పలు పోటీలలో విజేతలకు బహుమతులు అందించారు.

## టౌన్ హాల్ ను ఫంక్షన్ హాల్ గా అభివృద్ధి చెయ్యాలి.... మంత్రి కొల్లు రవీంద్ర.



**మచిలీపట్నం మార్చి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం పట్టణంలోని 18వ డివిజన్ సచివాలయం వద్ద ఉన్న టౌన్ హాల్‌ను ఆధునీకరించి, మధ్య తరగతి ప్రజలు కూడా అందుబాటులో వాడుకునే విధంగా ఆధునిక ఫంక్షన్ హాల్‌గా అభివృద్ధి చేయాలని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర సూచించారు. శనివారం ఉదయం టౌన్ హాల్ అభివృద్ధికి సంబంధించి రూపొందించిన నమూనా చిత్రాలను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎండోమెంట్స్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ఇంజనీర్ పి. రాధిక , ఈఓ సమ్మెట స్వామి తో మంత్రి చర్చించారు. టౌన్ హాల్‌ను ఆధునిక సదుపాయాలతో తీర్చిదిద్దే విధంగా ప్రణాళికలు రూపొందించి, పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. పట్టణంలో మధ్య తరగతి కుటుంబాలకు తక్కువ ఖర్చుతో వేడుకలు నిర్వహించుకునే సదుపాయం కల్పించాలన్న ఉద్దేశంతో ఈ ఫంక్షన్ హాల్ నిర్మాణాన్ని చేపడుతున్నట్లు మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.

## అయ్యంకి వెంకటరమణయ్య కు ఘన నివాళి



**విజయవాడ, మార్చి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక మహాత్మా గాంధీ రోడ్డు లోని ఠాగూర్ గ్రంథాలయము నందు స్వర్గీయ పద్మశ్రీ అయ్యంకి వెంకటరమణయ్య వర్ధంతి కార్యక్రమం నిర్వహించబడెను. ఈ కార్యక్రమంలో గ్రంధాలయాధికారి కె. రమాదేవి ముందుగా అయ్యంకి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించెను.రమాదేవి మాట్లాడుతూ అయ్యంకి వెంకట రమణయ్య ఆంధ్రప్రదేశ్ లో గ్రంథాలయ ఉద్యమాన్ని ప్రారంభించి ప్రజల్లో చదువుపై ఆసక్తి పెంచిన మహానుభావుడన్నారు.ఆయన కృషి వల్ల గ్రామాల వరకు గ్రంధాలయాలు ఏర్పడ్డాయనీ, పుస్తకాల ద్వారా జ్ఞానం పెంపొందించాలని ఆయన ప్రజలకు ప్రేరణ ఇచ్చారన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకొని గ్రంథాలయాలను అభివృద్ధి చేయాలని సంకల్పిద్దాం. అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది వై ధనలక్ష్మి, ఎం వెంకటేశ్వర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సమాజ ముందడుగులో స్త్రీ కీలక పాత్ర

**ప్రొఫెసర్ అపర్ణ గుల్లపల్లి**



**ఇబ్రహీంపట్నం, మార్చి 07(వార్తా ప్రభ ప్రతినిధి):** సమాజం ముందడుగు వేస్తూ అభివృద్ధి సాధించడానికి మహిళ తన వంతు కీలకపాత్ర పోషించాలని పిలుపునిచ్చారు నిమ్రా వైద్య కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ అపర్ణ గుల్లపల్లి. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక ఆర్కే ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక నిమ్రా మెడికల్ కళాశాల అనాటమీ ప్రొఫెసర్ మరియు హెచ్ ఓ డి డాక్టర్ అపర్ణ గుల్లపల్లి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళ వ్యక్తి కాదు శక్తి అని, సమాజాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి తమ వంతు కీలకపాత్ర వహిస్తున్నట్టు తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ థీమ్ అయిన గివ్ టు అగైన్ గురించి వివరిస్తు, ప్రతి మహిళా ప్రకృతితో మాట్లాడగలిగితే తన శరీర బాధల నుంచి విముక్తి పొంది,విజయల వైపు అడుగులు వేయవచ్చు అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె రామకృష్ణయ్య మాట్లాడుతూ మహిళ అమ్మగా అమ్మాయిగా చెల్లిగా చెలియా గా తోడు ఉండటం వలన మగవారు బయటకు వెళ్లి పని చేసుకోగలుగుతున్నామని, అలాగే అభివృద్ధి పథం వైపు అడుగులు వేస్తు, ప్రపంచాన్ని కుడా ఇంటిని సరిదిద్దునట్టు సరిదిద్దుతున్నారని కొనియాడారు. డాక్టర్ అపర్ణ గుల్లపల్లి ను కళాశాల మహిళా అధ్యాపక అధ్యాపకేతర బృందం బాలికలు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఇంగ్లీష్ ప్రొఫెసర్ డాక్టర్ ఆర్ సుజాత రాణి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.

## తోట పని పరికరాలు బహుకరణ

- వర్సిటీ కి అందించిన జిందాల్ అర్బన్ వేస్ట్ మేనేజ్మెంట్ సంస్థ



**మచిలీపట్నం మార్చి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గుంటూరు కు చెందిన జిందాల్ అర్బన్ వేస్ట్ మేనేజ్మెంట్ సంస్థ వారు తోట పని పరికరాల ను కృష్ణా విశ్వవిద్యాలయం కు బహుకరించారు. శనివారం విశ్వవిద్యాలయం లో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో జిందాల్ అర్బన్ వేస్ట్ మేనేజ్మెంట్ సంస్థ ప్రతినిధి ఎంవి. చారి లక్ష రూపాయలు విలువ గల పలు రకాల తోట పని పరికరాలు అందచేశారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య కె. రాంజీ మాట్లాడుతూ సిఎస్ఆర్ కార్యక్రమం లో భాగంగా సమకూర్చిన పరికరాలు విశ్వవిద్యాలయ పరిసరాలను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దటానికి ఉపయుక్తంగా ఉంటాయని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిందాల్ అర్బన్ వేస్ట్ మేనేజ్మెంట్ సంస్థ ప్రతినిధి చారి నీ సత్కరించారు. ఈ కార్యక్రమం లో రిజిస్ట్రార్ ఆచార్య ఎన్. ఉష, పరీక్షల నియంత్రణ అధికారి డా. వీరబ్రంహాచారి, ఇంజనీర్ బసవేశ్వరబాబు తదితరులు పాల్గొన్నారు.

## చింతల పాడు హైస్కూల్లో ఘనంగా మహిళా దినోత్సవం



**మండవల్లి,మార్చి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా చింతపాడు జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా పాఠశాలలో సేవలందిస్తున్న మహిళా ఉపాధ్యాయులు మరియు మహిళలను పురుష ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బలే భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు రోజారాణి, శివశాంతి, లక్ష్మీకాంతం, విజయనిర్మల, వెంకటరమణ ,ఉషారాణి, నవ్య, గాయత్రి లను, అలాగే పాఠశాలలో వంట పనిచేసే మహిళలనువంట పనిచేసే నాగమణి లక్ష్మీ జ్యోతి అన్నమ్మగంగమ్మపేరంటాలు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి గౌరవించారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఉపాధ్యాయులు మహిళలు కుటుంబం, సమాజం, దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. మహిళల శ్రమ, త్యాగం, సేవలను గుర్తిస్తూ ప్రతి సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడం ఎంతో ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు ఇతర సిబ్బంది పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం ఆనందభరిత వాతావరణంలో నిర్వహించబడింది.

## మహిళలు అన్ని రంగాలలో రాణించాలి.





**గన్నవరం, మార్చి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మహిళలు అని రంగాల్లో రాణిస్తున్నారు అని ముస్తాబాద నవభారత్ హై స్కూల్ కరస్పాండెంట్ షేక్ ఇమామ్ ఈరోజు ముస్తాబాద్ నవభారత్ హై స్కూల్ నందు జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు యందు ముఖ్య అతిథిగా పాల్గొంటూ పేర్కొన్నారు. పురాతన కాలంలో ఒక పనిని మహిళలు పురుషుడు చేస్తే సమాన వేతనం అందేది కాదని ఇప్పుడు సమాజంలో అటువంటి అసమానతలు పోయాయని మగవారితో పాటు ఆడవారికి కూడా సమానంగా గౌరవం లభిస్తున్నదని సమాన వేతనం లభిస్తున్నదని అన్నారు. మహిళలలో ఎంతోమంది అద్భుతంగా రాణించి చరిత్ర పుట్టల్లోకి ఎక్కారని అటువంటి వారిలో ముఖ్యంగా రాణి రుద్రమదేవి, ఝాన్సీ లక్ష్మీబాయి, సావిత్రిబాయి పూలే, మలాల, కల్పనా చావ్లా మదర్ తెరిసా మరియు ఇందిరా గాంధీ వంటి ప్రముఖులు ఎందరో ఉన్నారని వారందరినీ మనం ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థిని విద్యార్థుల తల్లులకు సన్మానం చేయడం జరిగింది. సన్మానం అందుకున్న వారిలో నిర్మల,, కవిత, నగీన, సత్యవతి, లక్ష్మి, అమీరున్నిసా, షమీం, విద్య లను సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ షేక్ జాకీర సుల్తానా, ఉపాధ్యాయినులు షేక్ హసీనా, జయశ్రీ, విజయలక్ష్మి, సుభద్ర, జీవనజ్యోతి, లిల్లీ, ప్రసన్న, కరిష్మా మరియు షారుణ్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దేశీ గోవుల పాల ఉత్పత్తులతో మెరుగైన ఆదాయం

- స్వయం సహాయక సంఘాల మహిళలతో కలెక్టర్ లక్ష్మీశ



**ఇబ్రహీంపట్నం, మార్చి 07 (వార్తా ప్రభ ప్రతినిధి):** దేశీయ గోవుల నుంచి ఉత్పత్తి అయ్యే ఞా2 పాలు, నెయ్యి ద్వారా పాడి రైతులు మంచి ఆదాయాన్ని పొందవచ్చని .. పాడి పరిశ్రమ నిర్వహిస్తున్న స్వయం సహాయక సంఘాల మహిళలు వీటిపై అవగాహన పెంపొందించుకోవాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు.జిల్లా పశు సంవర్ధక శాఖ, డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో శనివారం గుంటుపల్లి గ్రామంలో రైజ్ కేంద్రంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు ఏ2 పాలు, నెయ్యిపై వర్క్‌షాప్ జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ దేశీ జాతి ఆవుల నుంచి వచ్చే ఞా2 పాలు, వాటితో తయారు చేసే నెయ్యి, పెరుగు వంటి పాల ఉత్పత్తులకు ప్రస్తుతం మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని చెప్పారు. వీటి వినియోగం ఆరోగ్యానికి మేలు చేయడంతో పాటు రైతులకు అధిక ధర లభించే అవకాశం ఉందని వివరించారు. దేశీ జాతి ఆవుల పెంపకంపై రైతులు అవగాహన పెంపొందించుకోవాలని, పశువుల పోషణ, సంరక్షణ, పాల ఉత్పత్తి పెంపు వంటి అంశాల్లో పశుసంవర్ధక శాఖ అధికారులు అందించే సాంకేతిక సూచనలను సద్వినియోగం చేసుకోవాల న్నారు. కార్యక్రమంలో భాగంగా వత్సవాయి మండలం, కంభంపాడులో సాహివాల్, గిర్, పుంగనూరు, ఒంగోలు తదితర దేశీ జాతులకు చెందిన ఆవులను పోషిస్తూ విజయవంతంగా ప్రీమియర్ క్వాలిటీ ఞా2 నెయ్యి తయారుచేస్తూ మార్కెటింగ్ చేస్తున్న చేకూరి రమేష్‌బాబు తన అనుభవాలను వివరించారు. కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక అధికారి డా. ఎం.హనుమంతరావు, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య.



**మచిలీపట్నం మార్చి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం పోతేపల్లి రైల్వే గేట్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి శుక్రవారం రాత్రి ట్రైన్ కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆత్మహత్య కు పాల్పడిన వ్యక్తి వివరాలు జిఆర్పి (గవర్నమెంట్ రైల్వే పోలీస్ )పోలీసులకు తెలియలేదు. మృతుని వివరాలు సేకరించేందుకు జి ఆర్ పి పోలీసులు విచారణ చేపట్టారు. గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. పోలీసులు పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. గుడివాడ జిఆర్పి పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. మృతుని వివరాలు తెలిసిన యెడల జి అర్ పి పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు

# సిటిజెన్ కో ఆపరేటివ్ సొసైటీ లో మహిళా దినోత్సవ వేడుకలు



మల్కాజిగిరి : మార్చి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి) సిటిజెన్ కో ఆపరేటివ్ సొసైటీ మల్కాజిగిరి బ్రాంచిలో శనివారం మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులను ఖాతాదారులు పుష్ప గుచ్చాలు ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కానక దుర్గ, ప్రసన్న, లలిత , పద్మిని తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు.

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రామిరెడ్డి.



ఎల్బీనగర్/ వార్తప్రభ (మార్చి 7):ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళల సాధికారత కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసి సన్మానించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు మరియు స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆమనగల్ ప్రభుత్వ ఆసుపత్రిలో 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' ప్రారంభించిన ఎమ్మెల్యే.

ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.



ఎల్బీనగర్/వార్తప్రభ (మార్చి 7):ఆమనగల్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 'ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి ప్రారంభించారు.ఇందులో భాగంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.అనంతరం నిర్మాణంలో ఉన్న నూతన ఆసుపత్రి భవనాన్ని మున్సిపల్ చైర్మన్ తో కలిసి పరిశీలించారు. నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. రంగారెడ్డిజిల్లా డిఎంహెచ్ఓ, సిబ్బంది,కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచులకు దిశానిర్దేశం చేసిన ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి.





ఎల్బీనగర్/వార్తప్రభ(మార్చి 7):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ముచ్చింతల గ్రామ పంచాయతీ పరిధిలోని స్వర్ణ భారతీ ట్రస్ట్‌లో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం చివరి రోజున ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి హాజరై సర్పంచులకు దిశానిర్దేశం చేశారు. గ్రామాల అభివృద్ధికి బాధ్యతగా పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఈవో కృష్ణారెడ్డి, ఎంపీడీవోలు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల ఆత్మగౌరవాన్ని ఎత్తిపట్టండి

● తుమ్మల ప్రఫుల్ రాంరెడ్డి నాయకత్వాన 10 న జరిగే మిలియన్ మార్చ్ డే ను జయప్రదం చేయండని టియుజేఏసి రాష్ట్ర నాయకురాలు ధనలక్ష్మి పిలుపు. ● తెలంగాణ కళాకారుల వేదిక రాష్ట్ర నాయకురాలు తుమ్మరాణి అధ్యక్షతన ఛలో గన్ పార్క్ గోడపత్రిక, కరపత్రాల ఆవిష్కరణ. ● సంఘీభావం తెలియజేసిన వివిధ ప్రజాసంఘాలకు చెందిన నేతలు.

జవహర్ నగర్, మార్చి 07:(వార్తా ప్రభ)తెలంగాణ ఉద్యమకారుల, అమరవీరుల కుటుంబాల ఆత్మగౌరవాన్ని ఎత్తిపట్టేలా మార్చ్-10 న హైదరాబాద్, అమరువీరుల స్తూపం దగ్గర జరిగే మిలియన్ మార్చ్ డే కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలి, జయప్రదం చేయాలని ఆడజన వ్యవస్థాపక అధ్యక్షులు, టియుజేఏసి రాష్ట్ర నాయకురాలు ధనలక్ష్మి జవహర్ నగర్ ప్రజలకు పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమ కళాకారుల వేదిక(టియుకెవి) రాష్ట్ర నాయకురాలు తుమ్మరాణి అధ్యక్షతన 2026, మార్చ్-7, శనివారం రోజు, కాప్రా జీహెచ్ఎంసి పరిధిలో గల అంబేద్కర్, జగ్జీవన్ రావు ప్రాంగణంలో ఛలో గన్ పార్క్ గోడపత్రిక, కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ (టియుజేఏసి) రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల ప్రఫుల్ రాంరెడ్డి నాయకత్వాన జరిగే కార్యక్రమంలో వేలాదిమంది ఉద్యమకారులు తమ న్యాయమైన, ప్రజాస్వామికమైన సమస్యలపై మరియు తెలంగాణ సమాజ ఆకాంక్షల సాధనకై మరో మిలియన్ మార్చ్ డే గా తమ పోరాట స్ఫూర్తిని చాటుతూ ఎవరికి వారు స్వచ్ఛందంగా హాజరై, సమిష్టిగా గొంతెత్తి నినదించాల్సిన సమయం ఆసన్న మైయిందని గుర్తుచేశారు. గత 12 సంవత్సరాల తెలంగాణ రాష్ట్రంలో ప్రజలను, ఉద్యమకారులను భూటకపు హామీలతో వంచిస్తూ మోసగిస్తున్నారని అన్నారు. అధికారాన్ని ఇష్టానుసారంగా వాడుకొని, రాష్ట్రాన్ని అప్పుల మయంగా మార్చి, అమరుల కుటుంబాలను, ఉద్యమకారులను కరివేపాకులా వాడుకొని, అవినీతి లిక్కర్ స్కాము ఆరోపణలతో జైలుకు వెళ్ళిన వారు ఉద్యమకారుల సంక్షేమం పేరుతో కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటుకు సిద్దపడుతున్నారని, ఇలాంటి ముసుగు వేషాలు వేసేవారిపట్ల మరోసారి మోసపోకుండా ఉద్యమకారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ధనలక్ష్మి ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఖమ్మం లో బుల్డ్ దోజర్లతో జరిగిన ఇండ్ల కూల్చివేతలను తీవ్రంగా ఖండించారు. మరోవైపు ఇటీవల తెలంగాణ ఉద్యమకారుల



ఫోరం పేరిట వాట్సాప్ గ్రూపుల్లో మహిళా ఉద్యమకారులను చులకన చేసి మాట్లాడడాన్ని తీవ్రంగా ఆక్షేపించారు. మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా వ్యాఖ్యలు సమంజసం కాదని చీమ శ్రీనివాస్ కు గుర్తుచేశారు. ఇకమీదటనైన ప్రవర్తన మార్చుకొని, ఇతర ఉద్యమ సంస్థలతో కలిసి రావాలని సూచించారు. ఇప్పటికైన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎలాంటి నిర్లక్ష్యానికి, మోసాలకు తావులేకుండా వెంటనే ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలుకు చట్టబద్ధమైన సంక్షేమ బోర్డు ఏర్పాటు, 250 గజాల స్థలం, నెలకు 25 వేల గౌరవ వేతనం, గుర్తింపు కార్డులు, ఉచిత విద్య, వైద్యం, 100 ఎకరాల్లో అమరుల స్మృతి వనం లాంటి తదితర డిమాండ్ల పరిష్కరించాలని కోరారు. ఈపై కార్యక్రమాల్లో బహుజన రక్షణ సమితి జావేద్, దివ్యాంగుల నాయకుడు మోనార్క్ దుర్గాప్రసాద్, ఆమ్ అద్మీ పార్టీ మోఇన్, ముస్లిం కమిటీ సైయద్, అబ్బు, పిఓడబ్ల్యు(విముక్తి) పెర్క సునిత, ఇఫ్టూ షేక్ షావలి, జకరయ్య, శంకర్ తదితర ప్రజాసంఘాలకు చెందిన నేతలు హాజరై సంఘీభావం తెలియజేశారు.

# మహిళలు సమాజానికి వెన్నెముక

● అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో కొలన్ హన్మంత్ రెడ్డి ● ఆదర్శనగర్ ఆడిటోరియంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు. ● నియోజకవర్గ ప్రజల క్షేమం కోసం ఆలయంలో ప్రత్యేక హోమ క్రతువు. ● మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది: హన్మంత్ రెడ్డి.





కుత్బుల్లాపూర్, మార్చి 7, (వార్తాప్రభ) : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 283 డివిజన్ గిరి నగర్ పరిధిలోని ఆదర్శనగర్ ఆడిటోరియంలో నిర్వహించిన వేడుకల్లో శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మహిళలకు శుభాకాంక్షలు తెలుపుతూ, సమాజ అభివృద్ధిలో వారి



పాత్ర వెలకట్టలేనిదని కొనియాడారు.

**ప్రతి రంగంలో మహిళలదే పైచేయి** నవ జ్యోతి స్కూల్ ప్రిన్సిపల్ ఇంద్ర, డాక్టర్ పద్మావతి, మరియు సీనియర్ నర్స్ కార్యం లక్ష్మి పాల్గొన్న ఈ కార్యక్రమంలో హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ.. నేడు మహిళలు ప్రతి రంగంలోనూ పురుషులకు దీటుగా విజయాలు సాధిస్తున్నారని పేర్కొన్నారు. మహిళల సాధికారత కోసం సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.

**లోక కళ్యాణం కోసం హోమం** అనంతరం, స్థానిక ఆలయంలో నిర్వహించిన హోమ కార్యక్రమంలో హన్మంత్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో మరియు శాంతి సమృద్ధులతో విరాజిల్లాలని ఈ సందర్భంగా ఆయన భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బి. శివకుమార్, మహిళా అధ్యక్షురాలు మాధవి రాణి, సీనియర్ నాయకులు అన్నీ రెడ్డి, తైలం శ్రీనివాస్, చిన్నమ్మ, కార్యం ప్రకాష్, లక్ష్మి రెడ్డి, మరియు ఇతర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళలు సమాజానికి బలమైన స్థంభాలు

- మల్కాజిగిరి సీపీ అవినాష్ మొహంతి.




ఎల్బీనగర్/వార్తప్రభ(మార్చి 7):అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో ఉప్పల్‌లోని శ్రీరస్తు కన్వెన్షన్ హాల్‌లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి సిపి అవినాష్ మహంతి హాజరై, మాట్లాడారు.మహిళలు అపారమైన సంకల్పం, సామర్థ్యంతో ప్రతి రంగంలో పురుషులతో సమానంగా రాణిస్తున్నారని తెలిపారు.



మహిళా పోలీసు సిబ్బంది లా ఒ ఆర్డర్, ట్రాఫిక్, నేర పరిశోధన, మహిళా భద్రత వంటి విభాగాల్లో సమర్థంగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని ఆయన ప్రశంసించారు. మహిళలు విధుల్లో నిబద్ధతతో పాటు వ్యక్తిగత బాధ్యతలను సమతుల్యం చేసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో ఆరోగ్యం, పోషకాహారం, ఆర్థిక నిర్వహణ, మనస్తత్వశాస్త్రం వంటి అంశాలపై నిపుణులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించగా, కమిషనరేట్‌కు చెందిన సీనియర్ అధికారులు, డిసిపిలు, మహిళా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# జనసేన పార్టీ సంస్థాగతంగా బలోపేతానికి సభ్యత్వ నమోదు

అక్కల రామ్మోహన్రావు (గాంధీ)



ఇబ్రహీంపట్నం, మార్చి 7 (వార్తా ప్రభ ప్రతినిధి): జన సేనాని పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రాష్ట్రంలో జనసేన పార్టీని బలోపేతం చేసే దిశగా క్రియాశీలక సభ్యత్వ నమోదు ముమ్మరంగా జరుగుతుందని జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మైలవరం నియోజకవర్గ ఇన్ చార్జి అక్కల రామమోహనరావు (గాంధీ) తెలిపారు. కొండపల్లి పట్టణంలోని బీ కాలనీ సెంటర్ లో శనివారం జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైలవరం నియోజకవర్గంలో ఇప్పటికే నాలుగు వేల సభ్యత్వాలు నమోదు చేసినట్లు చెప్పారు. ఇంకా జనసేన పార్టీ సభ్యులుగా చేరదలచిన వారు ఈ నెల 10వ తేదీలోగా సభ్యత్వ నమోదు చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో జన సైనికులు పనిచేస్తారని తెలిపారు. కార్యక్రమంలో జనసేన పార్టీ కొండపల్లి పట్టణ అధ్యక్షుడు చెరుకుమల్లి సురేష్, గొల్లపూడి ఏఎంసీ డైరెక్టర్ చెరుకుమల్లి రాధిక తదితరులు పాల్గొన్నారు.

# మహిళా శక్తికి వందనం!!

● అన్ని రంగాల్లో మహిళలు మేటి ● పోలీస్ విధుల్లో మహిళల సేవలు వెలకట్టలేనివి ● సంకల్ప శక్తికి నిదర్శనం మహిళలు ● గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్






పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 7 (వార్తాప్రభ ప్రతినిధి)మహిళా శక్తికి వందనం తెలిపారు గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్. ఈ మేరకు శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఒకరోజు ముందుగా గోదావరిఖని ఏసీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా పోలీస్ అధికారులను, సిబ్బందిని ఏసీపీ ఎం. రమేష్ ఘనంగా సన్మానించారు. అనంతరం ఏసీపీ మాట్లాడుతూ......మహిళల్లో సంకల్పశక్తి మెండుగా ఉంటుందని, వారు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో ఉన్నత స్థానాలకు చేరుకుంటూ రాణిస్తున్నారని ప్రశంసించారు. ముఖ్యంగా పోలీస్ విభాగంలో రిసెప్షన్, కోర్టు డ్యూటీ, షీ టీమ్స్, సైబర్ క్రైమ్ అవగాహన, బందోబస్తు వంటి కీలక బాధ్యతలను మహిళా అధికారులు అత్యంత సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని కొనియాడారు. గృహహింస, వైవాహిక వివాదాల కేసుల్లో బాధిత మహిళలకు కౌన్సెలింగ్ ఇవ్వడంలో వీరి పాత్ర ఎంతో కీలకమని, మహిళా సిబ్బంది సంక్షేమానికి తమ శాఖ ఎల్లప్పుడూ ప్రాధాన్యతనిస్తుందని భరోసా ఇచ్చారు. మహిళలు సాధిస్తున్న విజయాలు రాబోయే తరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొంటూ, ధైర్యంతో వృత్తిపరమైన బాధ్యతలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాదరావు, ఎస్సైలు సంధ్యారాణి, దివ్య, అనూష, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా ప్రజాప్రతినిధులకు సన్మానం



రెడ్డిగూడెం మార్చి7(వార్తాప్రభ ప్రతినిధి) : మార్చి 8 వ తేది అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రెడ్డిగూడెం ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మండల పరిషత్ అధ్యక్షురాలు రామినేని దేవి ప్రవీణ్య, రెడ్డిగూడెం సర్పంచ్ మల్లాది రాణి , అన్నేరావుపేట సర్పంచ్ బాణావతు ప్రశాంతి ,రంగాపురం సర్పంచ్ పడిశాల సునీల, రిటైర్డ్ ఉపాధ్యాయురాలు సామాజిక కార్యకర్త ఎస్ లిల్లెమ్మ లకు ఘన సన్మానం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిపి రామినేని దేవిప్రవణ్యవీరస్వామినాయుడు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో జ్ఞానంతో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు చాట్ల విజయకుమార్, వైస్ ఎంపీపీ సిహెచ్ రాబర్ట్, టిడిపి గ్రామ అధ్యక్షులు చాట్ల చందా, మల్లాది జగదీశ్వరరావు, అచ్చియ్య, తదితరులు పాల్గొన్నారు.

## సమాజం కుటుంబం రెండు బాధ్యతలు మోస్తున్న మహిళ టీచర్లు

ప్రభుత్వ పాఠశాలల్లో మహిళా టీచర్ల కు సత్కారం




ఇబ్రహీంపట్నం, మార్చి 7 (వార్తా ప్రభ ప్రతినిధి): మండల పరిధిలోని పలు పాఠశాలల్లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొండపల్లి బీపీఎస్ ప్రాథమిక పాఠశాలలో రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) ఆధ్వర్యంలో ఎంఈవో పుష్పలత, ఉపాధ్యాయినులు, సీఆర్పీలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా కార్యదర్శి బి.అమర్ నాయక్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోపాలకృష్ణ, ప్రమీల, ఆర్థిక కార్యదర్శి వేణు తదితరులు పాల్గొన్నారు. మూలపాడు జడ్పీ హైస్కూల్ లో డెమొక్రటిక్ పీఆర్టీయూ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ డి.శ్రీను ఉపాధ్యాయినులను ఘనంగా సత్కరించారు. మెమొంటోలు, సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో డీపీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పి.నాగరాజు, మండల అధ్యక్షుడు కె.వెంకటేశ్వర్లు, జిల్లా మహిళా అధ్యక్షురాలు బి.ఆదిలక్ష్మి, హెచ్ ఎం డేవిడ్ రాక్ ఫెల్లర్, స్కూల్ అసిస్టెంట్ యు.ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు. కాచవరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉర్దూ ఉపాధ్యాయుడు మొహమ్మద్ ఇర్ఫాన్ పాషా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం భవానీ, పేరెంట్ కమిటీ చైర్ పర్సన్ గౌసియా బేగం తదితరులను సత్కరించారు. మూలపాడు సీఆర్ఎంటీ డి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.



# విజయవంతమైన ఆస్మితా - ఖేలో ఇండియా ఉమెన్స్ లీగ్ పోటీలు

- అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భముగా మహిళా క్రీడాకారిణులను ప్రోత్సహించేందుకు మై భారత్, గుంటూరు ఆధ్వర్యంలో నిర్వహణ





**గుంటూరు,మార్చి 7 (వార్తాప్రభ) :** భారత ప్రభుత్వము, కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ, మై భారత్ కేంద్ర, గుంటూరు మరియు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భముగా ఆస్మితా (ఖేలో ఇండియా ఉమెన్స్ లీగ్) పోటీలు ఘనంగా నిర్వహించ బడ్డాయి. మహిళా క్రీడాకారిణుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడం, వారికి మరిన్ని అవకాశాలు కల్పించడం లక్ష్యంగా అండర్-13, 13--18 సంవత్సరాలు మరియు 18 సంవత్సరాలు పైబడిన వయస్సు విభాగాలలో 100 మీటర్లు, 200 మీటర్లు, 400 మీటర్ల అథ్లెటిక్స్ పరుగుపందేలు నిర్వహిస్తూ మహిళల అథ్లెటిక్స్ మీట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కిరణ్మయి దేవిరెడ్డి, డిప్యూటీ డైరెక్టర్, మై భారత్, గుంటూరు హాజరై మహిళా క్రీడాకారిణులను అభినందించారు. అలాగే గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ షేక్ సజిలా, జిల్లా క్రీడా అధికారి పఠాన్ అఫ్రోజ్ ఖాన్, ఖేలో ఇండియా నోడల్ అధికారి ఎం. నాగ దుర్గ, కార్పొరేటర్ మీరవాలి కార్యక్రమానికి హాజరై క్రీడాకారిణులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ మహిళలు క్రీడలలో చురుకుగా పాల్గొని తమ ప్రతిభను దేశ స్థాయిలో ప్రదర్శించాలని సూచించారు. ఖేలో ఇండియా వంటి కార్యక్రమాలు యువతకు మంచి వేదికగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఈ పోటీలలో జిల్లాలోని పలువురు మహిళా క్రీడాకారిణులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు విజేతలకు మెడల్స్ మరియు డిజిటల్ సర్టిఫికెట్స్ అందజేయడం ద్వారా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.

# అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో.. 18 న జరిగే శ్రీ కాటమ రాజు, గంగాభవాని దేవస్థాన తిరుణాలు విజయవంతం చేద్దాం

- నూతనంగా ఏర్పడిన "మార్కాపురం జిల్లాకు కాటమరాజు జిల్లా"గా నామకరణంకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తాను.
- లిడ్ క్యాప్ మాజీ చైర్మన్, టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఎరీక్షన్ బాబు

**మార్కాపురం,మార్చి 7 (వార్తాప్రభ) :** ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ,మాజీ లిడ్ క్యాప్ చైర్మన్ గూడూరి ఎరీక్షన్ బాబు ని శనివారం మార్కాపురంలో ఒక ఫంక్షన్ లో శ్రీ కాటమరాజు గంగాభవాని ఆలయ కమిటీ గౌరవాధ్యక్షులు పిన్నిక లక్ష్మీ ప్రసాద్ యాదవ్ బృందం కలిసింది. ఈనెల మార్చి 18వ తేదీన జరగనున్నటువంటి శ్రీ వేనూతల కాటంరాజు గంగాభవాని దేవతల తిరుణాల సందర్భంగా ఇప్పటికే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేసి యాదవులను, భక్తులను ఆనందపరిచిన సందర్భంగా ఎరి క్షన్ బాబు ను అభినందిస్తూ, గతంలో ప్రకటించినట్టుగా బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కూడా ఇప్పటికే చర్చించి, అనుమతి సాధించినటువంటి దానికి సంబంధించి పనులు మొదలు పెట్టాలని కోరడమైనది. ఇన్చార్జి మాట్లాడుతూ రాజ్యసభ సభ్యులు ,పెద్దలు బీద మస్తాన్ రావు యాదవ్ యొక్క పార్లమెంటు నిధుల నుండి 25 లక్షలు రూపాయలను సాధించామని అందుకు సంబంధించిన ఉత్తర ప్రత్యుత్తరాలు సంబంధిత శాఖ అధికారులతో జరుపుతున్నామని తెలియజేశారు. వీలున్నంతవరకు మార్చి 18వ తేదీకి ముందే ఆలయం వద్ద అందరము కలిసి అందుకు సంబంధించినటువంటి పూజా కార్యక్రమాలు నిర్వహిద్దామని తెలియజేశారు. మార్కాపురం జిల్లా పేరును కాటమరాజు జిల్లాగా మార్చేందుకు మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు, ఎర్రగొండపాలెం నియోజకవర్గాలలోని వివిధ వర్గాల ప్రజల యొక్క ఆకాంక్ష అయినటువంటి కాటమరాజు జిల్లాగా మార్చేందుకు తన వంతు సహకారాన్ని అందిస్తానని ,తెలుగుదేశం పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి కూడా విషయం తెలియపరిచేందుకు ప్రయత్నం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చేటువంటి భక్తుల సౌకర్యార్థం తన ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి కావలసినటువంటి అన్ని



ఏర్పాట్లను చేయిస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఎప్పటిలాగే వైద్య ఆరోగ్య శాఖ వారిచే రెండు మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయించి వైద్యులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చూసి, కావలసిన వైద్య సహాయం అందించడంతో పాటు ఒక అంబులెన్స్ ను కూడా అందుబాటులో ఉంచేందుకు ప్రయత్నిస్తానని వారు హామీ ఇచ్చారు. ఇప్పటికే మనం ఆలయ కమిటీ వారి యొక్క అభ్యర్థన మేరకు కాటంరాజు స్వామి మీద తనకున్నటువంటి ప్రత్యేక భక్తిశ్రద్ధలతో, తన నియోజకవర్గంలో ఉన్నటువంటి శ్రీ కాటమరాజు గంగాభవాని ఆలయం యొక్క అభివృద్ధి ధ్యేయంగా తాను పూర్తిస్థాయిలో సేవలందిస్తానని తెలియజేశారు. కమిటీ అధ్యక్షులు గుమ్మా గంగరాజు యాదవ్ కోరినట్టుగా ఆలయం వద్ద 2025 తిర్నాల సందర్భంగా 30 ఎలక్ట్రికల్ స్తంభాలను ఏర్పాటు చేయించి విద్యుత్ దీపాలను వెలిగించామని ,సుమారు 20 లక్షలకు పైగా ఖర్చయ్యే విధంగా ఓవర్ హెడ్ ట్యాంక్ విత్ పవర్ బోరు నిర్మాణానికి బోరును కూడా తానే పూజాదికాలు నిర్వహించి ప్రారంభించానని, తన నియోజకవర్గ పరిధిలోని నాయకుల అందరి యొక్క సంపూర్ణ సహకారాలతోటి తాను ఆలయ అభివృద్ధికి పాటుపడతానని తెలియజేశారు. కొన్ని లక్షల మందికి ఆరాధ్య దైవంగా విరాజిల్లుతున్నటువంటి శ్రీ కాటమరాజు గంగమ్మ తల్లి ఎంతో మహిమ కలిగినటువంటి దేవతలని ,మార్చి 18వ తేదీన జరిగేటువంటి తిరుణాలలో అధిక సంఖ్యలో వస్తున్నటువంటి భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురి కాకుండా మంచినీటి వసతిని గాని, భోజన వసతులు గాని ఏర్పాటు చేయవలసిందిగా కమిటీకి వారికి సూచించారు. ప్రభుత్వపరంగా తీసుకోవాల్సినటువంటి సహాయ సహకారాలు అన్నిటిని తీసుకుందామని జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు, మార్కాపురం ఆర్డిఓ ,మార్కాపురం డిఎస్పి ఉప్పుటూరి నాగరాజు యాదవ్ మరియు రెవిన్యూ, పోలీసు , అటవీ శాఖలతోపాటు ,విద్యుత్ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, గ్రామీణ నీటి పారుదల శాఖ, అగ్నిమాపక శాఖల అధికారుల పర్యవేక్షణలో పూర్తిస్థాయిలో ఏర్పాట్లను చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ,త్వరలో అన్ని శాఖలను సమన్వయపరిచి దేవస్థాన కమిటీ వారిని కలుపుకుని సమావేశాన్ని నిర్వహిస్తానని ఎరీక్షణ బాబు తెలియజేశారు. ఈరోజు వారిని కలిసిన వారిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్ల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ నక్క శ్రీనివాస్ యాదవ్, బిజెపి జిల్లా నాయకులు మెట్ల చెంచయ్య యాదవ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పిన్నిక చక్రపాణి యాదవ్, పెద్దారవీడు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఎల్లయ్య యాదవ్, బుజ్జి యాదవ్, జిల్లా వైఎస్ఆర్సిపి నాయకులు బుర్రి చిన్న వెంకటేశ్వర్లు యాదవ్,నాగం వెంకటేశ్ యాదవ్, తాళ్ళ అల్లూరి కుమార్ యాదవ్,రామకృష్ణ యాదవ్ ,అల్లంరాజు శ్రీనివాస్ యాదవ్, గుర్రం శ్రీనివాస్ యాదవ్,రాంబాబు ముదిరాజ్ మరికొందరు కాటంరాజు దేవస్థాన కమిటీ సభ్యులు ఉన్నారు.

# స్వచ్ఛతపై ప్రజల్లో మార్పు అవసరం: కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ



**కాకినాడ, మార్చి 7 (వార్తాప్రభ) :** కాకినాడ నగరంలో స్వచ్ఛతపై ప్రజల్లో ఇంకా అవగాహన పెరగాల్సిన అవసరం ఉందని కాకినాడ నగర పాలక సంస్థ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ పేర్కొన్నారు. శనివారం నగరంలోని 3వ డివిజన్ పరిధిలోని మూడు గుళ్ళ సెంటర్, శాంతనపురి కాలనీ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి పారిశుద్ధ్య నిర్వహణ పనులను ఆయన పరిశీలించారు. మూడు గుళ్ళ సెంటర్ వద్ద డ్రైనేజీలను ఆక్రమించి వ్యాపార సముదాయాలు నిర్వహిస్తున్నట్లు గుర్తించిన కమిషనర్ సంబంధిత వ్యాపారులను పిలిచి డ్రైనేజీలపై ఆక్రమణలు చేయడం సరికాదని హెచ్చరించారు. అనంతరం వారి చేతనే ఆక్రమణలను తొలగింపజేశారు. అదేవిధంగా త్రాగునీటి కుళాయి ద్వారా వచ్చే నీటితో వాకాలిని శుభ్రం చేస్తున్నట్లు గమనించిన కమిషనర్ ఆ ఇంటికి వెళ్లి ఇంటి యజమానిని మందలించారు. త్రాగునీటిని వృథా చేయడం సరైంది కాదని సూచిస్తూ రెండు రోజుల పాటు ఆ ఇంటి కుళాయి కనెక్షన్ నిలిపివేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.శాంతనపురి కాలనీలో ఉన్న సామూహిక మరుగుదొడ్లను పరిశీలించిన కమిషనర్ అక్కడి పరిస్థితి అధ్వానంగా ఉండటంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.తక్షణమే మరుగుదొడ్లలో ఉన్న సమస్యలను పరిష్కరించి పరిసర ప్రాంతాలను పూర్తిగా శుభ్రపరచాలని అధికారులను ఆదేశించారు.అలాగే కాలనీలోని పలు వీధుల్లో కొంతమంది ప్రజలు రోడ్డుపై కట్టెల పొయ్యిలు పెట్టుకోవడం గమనించిన కమిషనర్ వాటిని కూడా వెంటనే తొలగింపజేశారు. కొందరు రోడ్డు పైనే అన్నం పారబోస్తున్నట్లు గుర్తించి వాటిని కూడా ప్రజల చేతనే ఎత్తించి డస్ట్‌బిన్‌లో వేయించారు.రోడ్లపై ఆహార పదార్థాలు వేయకూడదని, అలాంటి చర్యలు పునరావృతమైతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలను అడిగి త్రాగునీటి సరఫరా సక్రమంగా జరుగుతుందా, వీధి దీపాలు వెలుగుతున్నాయా, పారిశుద్ధ్య కార్మికులు ప్రతిరోజూ వస్తున్నారా అనే విషయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ కాకినాడ నగరాన్ని క్లీన్ సిటీగా తీర్చిదిద్దడానికి ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని తెలిపారు. ముఖ్యంగా ఈ డివిజన్ ప్రజల్లో స్వచ్ఛతపై మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, ప్రజల్లో మార్పు రావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈ ఫణీంద్ర, టిపిఎస్ రామ్మోహన్, శానిటేషన్ సూపర్వైజర్ నాయుడు,శానిటేషన్ ఇన్స్పెక్టర్ దుర్గారావు, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యు టీ ఎఫ్ ఆర్ధ్వర్యం లో అంతర్జాతీయ మహిళాదినోత్సవం



**కృత్తివెన్ను,మార్చి 7 (వార్తాప్రభ) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లె పాలెం నందు శనివారం యు టీ ఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాళ్ళరేవు ప్రధాన ఉపాధ్యాయురాలు డి.రాజ్యలక్ష్మి, శ్రీమతి జె.జ్యోతి లక్ష్మీపురం ఉన్నత పాఠశాల, కె.మాధవీలత మునిపెడా ప్రాథమికోన్నత పాఠశాల, బి.దుర్గాదేవి ప్రాథమిక పాఠశాల కృతివెన్ను ఎస్ టి కాలనీ లను ఘనంగా సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యా శాఖాధికారి 2 ఎస్ కె డి వి ప్రసాద్ హాజరై మహిళా ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు.యు టీ ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొప్పినీడి సూర్య ప్రకాష్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుకు దూసుకు పోతున్నారని,మహిళను గౌరవించడం మన సంప్రదాయమని,మహిళల సామాజిక,ఆర్థిక,సాంస్కృతిక మరియు రాజకీయ విజయాలకు జరుపుకునే రోజని,అలాగే లింగ సమానత్వం,మహిళల హక్కులకోసం జరిగే పోరాటాన్ని గుర్తు చేస్తున్నదని అన్నారు.ఈ కార్య క్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బొర్రా వీరాస్వామి, ఆదినారాయణ,మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శి లు సానా రామకృష్ణ, ఉండి పురుషోత్తం,సానా ఏడుకొండలు, కె వెంకట్,శ్రీను,ప్రభ, రేఖ, దుర్గా జ్యోతి, త్రివేణి మరియు మండలంలోని పలువురు మహిళా ఉపాధ్యాయినిలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కోడూరు ఆర్ అండ్ బీ రోడ్ల మరమత్తులకు 1.45 లక్షలు మంజూరు



**కోడూరు,మార్చి 7 (వార్తాప్రభ) :** కోడూరు మండల పరిధిలోని ఆర్ అండ్ బీ రోడ్ల మరమత్తులకు 1.45 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసినట్లు ఆర్ అండ్ బీ డీఈ రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కోడూరు- పాలకాయతిప్ప వయా హంసలదీవి రహదారి 7.2కిమీ.. కు 40 లక్షలు నాగాయలంక -కోడూరు రహదారి పోటుమీద గ్రామం వద్ద 2కిమీ.. కు30లక్షలు కోడూరు-లింగారెడ్డిపాలెం రహదారి8.2కిమీ.. కు 40లక్షలు. కోడూరు-పాలకాయతిప్ప వయా దింటిమెరక రహదారి 7.4కిమీ.. కు35 లక్షలు మంజూరు అయ్యాయి.

# వైద్య విద్య పూర్తి చేసుకున్న వనుం చందన తల్లి దండ్రుల కృషి ఎనలేనిది





**కాకినాడ,మార్చి 7 (వార్తాప్రభ) :** శ్రీకాకుళం ప్రభుత్వ వైద్య కళాశాలలో వైద్య విద్య దిగ్విజయంగా పూర్తి చేసుకున్న కాకినాడ రూరల్ తూరంగి గ్రామానికి చెందిన వనుం చందన.2020 -2026 విద్యా సంవత్సరం గాను రిమ్స్ లో నిర్వహించిన 13వ స్నాతకోత్సవం వేడుకల్లో ఆ కళాశాల ప్రిన్సిపాల్, ప్రొఫెసర్లు చేతుల మీదుగా డాక్టర్ పట్టాను చందన కు ప్రదానం చేశారు. చందన తల్లిదండ్రులు వనుం శ్రీనివాసరావు( హెల్త్ అసిస్టెంట్),అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ సౌత్ మల్టీపుల్ ట్రెజరర్ విజయకుమారి కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో స్టాఫ్ నర్సుగా పని చేస్తున్నారు. వీరి చిన్న కుమార్తె వనుం విష్ణు ప్రియ గత ఏడాది వైద్య విద్య పూర్తి చేసుకొని పీజీ కోర్సుకు సంసిద్ధమవుతున్నారు. దీంతో తూరంగి వాసులు,సన్నిహితులు వైద్య విద్యను పూర్తి చేసుకున్న డాక్టర్ .వనుం,చందన, డాక్టర్ విష్ణు సుధలను అభినందించారు.వీరిని తీర్చి దిద్దిన తల్లిదండ్రుల కృషి ఎనాలేనిదని పలువురు ప్రశంసిచారు.

# విద్యార్థి దశ నుండే పొదుపు పట్ల అవగాహన కలిగి ఉండాలి



**సామర్లకోట,మార్చి 7 (వార్తాప్రభ) :** విద్యార్థి దశ నుండే పొదుపు పట్ల అవగాహన కల్పించుకుంటూ, పారిశ్రామిక అభివృద్ధి వైపు దృష్టి సారించాలని రైసింగ్ అండ్ ఆక్సిలరేటింగ్ ఎంఎస్ఎంఈ పెర్ఫార్మెన్స్(రాంప్) స్కిల్ డెవలప్మెంట్ లాంటి కోర్సులను ఇంకా ఎన్నో నేర్చుకోవాలి, తెలుసుకోవాలని సామర్లకోట స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా రిలేషన్ మేనేజర్ వినోద్ కుమార్ కోరార్. సామర్లకోట వై ఆర్ ఎల్ కళాశాలలో విద్యార్థులకు రైసింగ్ అండ్ ఆక్సిలరేటింగ్ ఎంఎస్ఎంఈ పెర్ఫా ర్మెన్స్(రాంప్) ప్రోగ్రాం ప్రత్యేక అవగాహన శిబిరం నిర్వహించారు. బ్యాంకర్లు అందిస్తున్న విద్యా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, అంకితభావం, క్రమశిక్షణ,మంచి ప్రవర్తన కూడా అలవర్చుకోవాలని వినోద్ కుమార్ వివరించారు. కళాశాల స్థాయి నుండి విద్యార్థులు భవిష్యత్తు పట్ల మక్కువ కలిగి ఉండాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ వై. లావణ్య మాట్లాడుతూ విద్యార్థులు స్కిల్ డెవలప్మెంట్ పెంపొందించుకోవాలని కోరారు.విద్యార్థులకు రైసింగ్ అండ్ ఆక్సిలరేటింగ్ ఎంఎస్ఎంఈ పెర్ఫా ర్మెన్స్(రాంప్) స్టడీ మెటీరియల్ను స్టేట్ బ్యాంకు అధికారులు చేతులు మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్ మణి ఈశ్వర్ బ్యాంకు సిబ్బంది,కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న మల్లేశ్వరం సర్పంచ్....



**కృత్తివెన్ను,మార్చి 7 (వార్తాప్రభ) :** మల్లేశ్వరం గ్రామానికి చెందిన ఒక ఎస్టీ యువకుడు గంధం దుర్గారావు కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మల్లేశ్వరం సర్పంచ్ చెన్ను శ్రీనివాసరావు మానవత్వం చాటుకున్నారు. ఆ బాధితుడు కుటుంబనికి అంత్యక్రియలకు కావలసిన సామాగ్రికి సహాయం అందజేశారు. మరియు కొద్ది నెలల్లో వారికి ఉండడానికి ఇల్లు నీటి కొళాయి నిత్యవసర సరుకులు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. పెద్ద మనసు చాటుకున్న సర్పంచ్ చెన్ను శ్రీనివాసరావును పలువురు రాజకీయాలకు అతీతంగా ఆయనను ప్రశంసించారు.....

# యల్ బి ఆర్ సి ఈ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**మైలవరం,మార్చి 7 (వార్తాప్రభ) :** స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఐ సి సి సహేలి గర్ల్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం -2026 సంబరాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పి.అనురాధ , సూపెరెంటెండింగ్ ఇంజనీర్ ఎన్ టి టి పి ఎస్, ఇబ్రహీంపట్నం ముఖ్య అతిధిగా విచ్చేశారు.ఈ సందర్భముగా ఆమె మాట్లాడుతూ మహిళా సాధికారత మహిళలకు గౌరవం, గుర్తింపు మరియు సామాజిక, ఆర్థిక అభివృద్ధిని పెంపొందిస్తాయని తెలిపారు.వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రమేష్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు ఏ విషయంలో అయినా మానసిక వత్తిడిని తగ్గించుకొని ధైర్యంగా ముందుకు సాగిపోవాలని తెలిపారు.డాక్టర్ ఓ.రమాదేవి, ప్రిసైడింగ్ ఆఫీసర్ మాట్లాడుతూ మహిళలకు సాధికారతతోపాటు, సమానత్వం, అన్ని రంగాలలో అభివృద్ధి, విద్య ముఖ్యమని తెలిపారు.అనంతరం వివిధ పోటీల లో ప్రతిభ కనపరచిన మహిళా అధ్యాపక, అధ్యాపకేతర మరియు విద్యార్థినులకు వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రమేష్ రెడ్డి , ముఖ్య అతిధి మరియు ప్రిసైడింగ్ ఆఫీసర్ బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమానికి కోఆర్డినేటర్స్ జి.తబిత, ఎస్.కె. రజీన వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ మెంబర్స్, కోఆర్డినేటర్స్, మహిళా అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# వైసీపీ నాయకుని పరామర్శించిన పార్టీ పెద్దలు



**విస్సన్నపేట,మార్చి 7 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో వార్డు మెంబర్ కోట పుల్లారావును మండల వైసీపీ అధ్యక్షులు ఓలేటి దుర్గారావు, ఎంపీపీ గద్దల మల్లయ్య, గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు దంపతులు, ఉప సర్పంచ్ మందపాటి బసవ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు ఎన్ వి కుటుంబరావు,జిల్లా మండల గ్రామ వార్డు నాయకులు పాల్గొన్నారు.

# క్రీడా పోటీలలో విజేతకు బహుమతులు అందజేసిని 2టౌన్ సిఐ హనీష్



**గుడివాడ,మార్చి 7 (వార్తాప్రభ) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం స్థానికె నలంద స్కూల్‌లో ప్రత్యేక క్రీడా పోటీలను 2టౌన్ సిఐ హనీష్ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ హనీష్ విద్యార్థలకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సిఐ హనీష్ మాట్లాడుతూ మహిళలు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించి వారి హక్కుల, భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీవెంకటేశ్వర దేవస్థానం నిత్య అన్నదానానికి రూ. 35వేలు వితరణ



**గుడివాడ,మార్చి 7 (వార్తాప్రభ) :** స్థానిక పాటిమీద జగన్నాధపురంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ప్రతి శనివారం తలనీలాలు సమర్పించిన, దూరప్రాంత భక్తులకు నిర్వహించే అన్న సమారాధన కార్యక్రమమునకు తేలు రామారావు - మణి దంపతులు, మానవరాళ్లు దుర్గా సుదీక్షి, వేదశ్రీ, డాలీ ఇషిత, మనవడు పావన్ త్రయాక్షల పేరు మీదుగా రూ.35,000 శాశ్వత అన్నదాన పథకమునకు విరాళముగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కందుల వేణుగోపాలరావు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ లింగం శివరామప్రసాద్, ధర్మకర్తల మండలి సభ్యులు నిమ్మగడ్డ వెంకటకృష్ణారావు, చందు శ్రీనివాస్, జోగి సాంబశివరావు, పిచ్చేటి రాజేశ్వరరావు, వేదాంతం కృష్ణవేణి, పంతంగి హేమ, గూడపాటి సుజాత, కొడాలి విజయలక్ష్మి, అర్చకస్వామి వేదాంతం అప్పలాచార్యులు, సభ్యులు పాల్గొన్నారు.

# పేదలకు ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు అభినందనీయమం - ఆర్‌కె



**గుడివాడ,మార్చి 7 (వార్తాప్రభ) :** పేదలకు ఉచితంగా వైద్య శిబిరం ఏర్పాటు చేసిన స్టాన్లీ కంటి ఆస్పటల్ యాజమాన్యం అభినందనీయులను బిజెపి పట్టణాధ్యక్షుడు మాచర్ల రామకృష్ణ(ఆర్‌కె) అన్నారు. శనివారం స్థానిక టిడ్కో కాలనీలో ఉచిత కంటి పరీక్షలను బిజెపి పట్టణాధ్యక్షుడు ఆర్‌కె ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ స్టాన్లీ కంటి హాస్పటల్ యాజమాన్యాం ఉచితంగా వైద్య పరీక్షలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కె.ప్రభుదాస్, స్టాన్లీ హాస్పటల్ సిబ్బంది, ఆర్కే వారియర్స్ పాల్గొన్నారు.

# సామాజిక సేవల్లో డా. ఎస్.లిల్లెమ్మ...!

## నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం












**మైలవరం,మార్చి 7 (వార్తాప్రభ) :** నిరంతరం పునీతం సేవాభావంతో సదా సమాజ సేవల్లో ఉంటూ ఆదర్శంగా నిలుస్తున్నారామె. పేదరికం, నిరక్షరాస్యత, ప్రకృతి విపత్తులు, తుఫాన్లు, వరదలు ఇలా సందర్భం ఏదైనా అభాగ్యులు, నిర్భాగ్యులు, ఆదరణ కోల్పోయిన వారు, నిరాశ్రయులు, ప్రమాదాల బాధితులను ఆదుకోవటమే ఆమె లక్ష్యం. నిరంతరం సామాజిక సేవా కార్యక్రమాల్లో పునీతమవుతున్న ఎస్.లిల్లెమ్మ పలు సమాజ హితమైన కార్యక్రమా లు చేస్తూ ముందుకు వెళుతున్నారు. జిల్లా పరిషత్ హైస్కూల్ లో తెలుగు ఉపాధ్యాయురాలుగా తన సేవలు అందించి రెండేళ్ల క్రితం ఉద్యోగ విరమణ చేశారు. ప్రస్తుతం ఆమె సామాజిక సేవల్లోనే నిరంతరం నిమగ్నమై ఉంటున్నారు. మథర్ థెరీసా స్ఫూర్తితో ఆమె పేరుతో ట్రస్ట్ ను స్థాపించి సామజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆమె పేదలకు సేవచేయటమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ఎన్టీఆర్ జిల్లా, మైలవరం మండలం, గణపవరం గ్రామాని కి చెందిన డా.ఎస్.లిల్లెమ్మ ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగు ఉపాధ్యాయురాలుగా పనిచేస్తూ ఎంతో మంది పేద విద్యార్థులకు ఆమె సహాయ సహకా రాలు అందించారు. ఆకలి విలువ తెలిసిన వ్యక్తిగా... చిన్నప్పటి నుంచి పేదరికం ఛాయలు ఆమెకు తెలుసు. పేదరికం కారణంగా పేదలు, అభాగ్య లు పడుతున్న ఇబ్బందులను ఆమె ప్రత్యక్షంగా చూశారు. అందుకే తనవంతుగా తాను పడిన ఇబ్బందుల్లో కొన్నింటినైనా పోగొట్టడానికి తనవంతుగా ప్రయత్నించ టానికి ఆమె పూనుకున్నారు. సామాజిక సేవలకు పురస్కారా లు, నిరంతరం సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ పేదల అభ్యున్నతికి పాటుపడుతున్న డా.ఎస్. లిల్లెమ్మ కు పలు స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ, ప్రయివేటు సంస్థల నుంచి పలు అవార్డులు, పురస్కారాలు సైతం దక్కాయి. చిన్నప్పటి నుంచే ఆమె చదువులో ముందుండే వారు. ఉన్నతవిద్యా వంతురాలైన ఆమె సమాజా నికి ఎంతోకొంత సహాయం చేయాల నే భావనతో వివాహం కూడా చేసుకోకుండా సామాజిక సేవను ఎంచుకున్నారు. చిన్నప్పుడే చదు వు కునే రోజుల్లోనే తన వంతుగా ఎంతోకొంత పేదలు, నిరుపేద లు, అభాగ్యులకు సేవలు చేయాలని భావించారు. పేద పిల్లలకు చదువుకో వటానికి నగదు, దుస్తులు, పుస్తకాలు వంటివి అందజేయటం, అభాగ్యులకు అండగా... ఎన్టీఆర్ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో ఆమె నిరంతరం పర్యటిస్తూ పేదలకు తనవంతుగా నగదు, వస్తు, దుస్తులు, సామాగ్రి రూపాల్లో సహాయ సహకారాలు అందజేస్తున్నారు. యాచకులు, వీధిబాలలు, బిక్షాటన చేసే వారు ఎక్కడ కనిపించినా వారిని ఆదరించి వారికి అవసరమైన సదుపాయాలు కల్పిస్తుంటారు. దుస్తులు, ఆహారం, నగదు వంటివి అందజేస్తూ వారికి అండగా నిలుస్తున్నారు. పేద విద్యార్థుల చదువు నిమిత్తం కూడా ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నారు. ఆమె తనవంతుగా చదువుకు నే పిల్లలకు ఆర్థికంగా సహాయం చేస్తూనే ఉన్నారు. చదువుకునే పిల్లలు, వితంతువులు, మహిళలు, వృద్ధులు, అగ్నిప్రమాదాల్లో నిరాశ్రయులు, తుఫాన్లు, వరదలు వచ్చిన సమయాల్లో బాధితుల ఇళ్ల వద్దకే తానే వెళ్లి ఆర్థిక సహాయాన్ని నగదు రూపంలో అందజేస్తుం టారు. వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడే వారి గురించి తెలిస్తే వెంటనే ఆమె స్పందిస్తారు. బాధితులను ఆదరించి వారికి వివిధ రూపాల్లో సహాయ సహకారాలను అందజేస్తున్నారు. బాధితులకు అవసరమైన పౌష్టికాహారాన్ని అందిస్తున్నారు. చర్చిలలో క్రైస్తవ సోదరులకు దుప్పట్లు పంపిణీ చేస్తుంటారు.

**నాకున్న దాంట్లో ఎంతోకొంత పేదలకు సేవచేయటమే లక్ష్యం:ఎస్.లిల్లెమ్మ..** పేదలకు విద్య, వైద్యం, ఆరోగ్యం వంటి సేవలు అందించేందుకు నా వంతుగా కృషిచేస్తున్నాను. రాబోయేకాలంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయటానికి సిద్ధంగా ఉన్నానని లిల్లెమ్మ తెలియజేశారు.



# ప్రకృతి వ్యవసాయం లాభసాటి సాగుకు మార్గం: మంత్రి సవిత

- ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విజయవాడలో ప్రకృతి వ్యవసాయంపై రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్





**విజయవాడ,మార్చి 7 (వార్తాప్రభ) :** వ్యవసాయం లాభసాటిగా మారాలంటే రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాల్సిన అవసరం ఉందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత అన్నారు. ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విజయవాడలోని ఫార్చ్యూన్ మురళి పార్క్ హోటల్‌లో ఆర్థికంగా బలహీన వర్గాల రైతుల కోసం ప్రకృతి వ్యవసాయ విధానం పై నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఆమె పాల్గొన్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన రైతులు ఈ వర్క్‌షాప్‌లో పాల్గొని ప్రకృతి వ్యవసాయం పద్ధతులపై నిపుణులతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన వర్గాలను బలోపేతం చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఒకవైపు సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే మ-రోవైపు స్వయం సమృద్ధి సాధించేందుకు ఇటువంటి కార్యక్రమాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. దేశంలో అత్యధిక మందికి వ్యవసాయమే జీవనాధారమని పేర్కొంటూ, ప్రస్తుతం ఎరువులు, పురుగు మందుల ఖర్చులు విపరీతంగా పెరిగి రైతులకు భారం అవుతున్నాయని తెలిపారు. రసాయనాలపై ఆధారపడకుండా సహజ వనరులతో వ్యవసాయాన్ని కొనసాగిస్తే రైతులకు ఖర్చు తగ్గి లాభాలు పెరుగుతాయని చెప్పారు. జీవామృతం, ఘనజీవామృతం వంటి సహజ వనరులతో పంటలు పండించవచ్చని, సహజ పద్ధతులతో సాగు చేయడం వల్ల నేల సారం కూడా పెరుగుతుందని మంత్రి వివరించారు. ప్రస్తుతం ప్రజల ఆహారపు అలవాట్లు మారుతున్నాయని, ఆర్గానిక్ ఉత్పత్తులకు మార్కెట్లో మంచి డిమాండ్, అధిక ధర లభిస్తున్నాయని చెప్పారు. ఆర్గానిక్ ఆహారం తీసుకోవడం వల్ల ప్రాణాంతక వ్యాధులకు దూరంగా ఉండే అవకాశం ఉందని తెలిపారు. ఈడబ్ల్యూఎస్ వర్గాలకు చెందిన రైతులు ప్రకృతి సాగుపై దృష్టి సారించి అధిక లాభాలు సాధించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె. సునీత మాట్లాడుతూ, ఆర్థికంగా బలహీన వర్గాల రైతులకు స్థిరమైన ఆదాయం కల్పించేందుకు ప్రకృతి వ్యవసాయం వంటి పద్ధతులను ప్రోత్సహించడం అవసరమని చెప్పారు. సహజ వ్యవసాయం ద్వారా సాగు ఖర్చులు తగ్గడంతో పాటు ఆరోగ్యకరమైన ఉత్పత్తులను అందించే అవకాశం ఉంటుందని తెలిపారు. మాజీ ఐఏఎస్ అధికారి పి.వి. విజయ్ కుమార్ ఆన్‌లైన్ ద్వారా కార్యక్రమంలో పాల్గొని ప్రకృతి వ్యవసాయం ప్రాధాన్యంపై రైతులకు అవగాహన కల్పించారు. భవిష్యత్ తరాల కోసం నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే సహజ వ్యవసాయ పద్ధతులను రైతులు క్రమంగా అవలంబించాలని సూచించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాళ్లలో సేంద్రీయ ఎరువులతో సాగు చేసిన కూరగాయలు, అపరాలు మరియు ఇతర వ్యవసాయ ఉత్పత్తులను మంత్రి సవిత పరిశీలించారు. పంటల ఉత్పత్తిలో ఏయే సేంద్రీయ ఎరువులు ఉపయోగించారో రైతులను అడిగి తెలుసుకున్నారు. ప్రకృతి వ్యవసాయం చేపట్టి ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులను అందిస్తున్నందుకు రైతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరి, బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రామ్ ప్రసాద్, ఆర్యవైశ్య, క్షత్రియ కార్పొరేషన్ల ఎండీ ఎం. మహేశ్వర్ రెడ్డి, కమ్మ, రెడ్డి, ఈబీసీ కార్పొరేషన్ల ఎండీ జి. భీమశంకర్ రావు, బ్రాహ్మణ కార్పొరేషన్ ఎండీ చిన్నబాబు, రైతు సాధికార సంస్థ ప్రతినిధులు గోపిచందు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- లీ ఫార్మా,లీ డోమైన్ హెల్త్ అధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం.
- నాణ్యమైన ఆహారం తీసుకునేందుకు శ్రద్ధ వహించాలి.
- శారీరకంగా మహిళలు ధృడంగా ఉండేందుకు కృషి చేయాలి.
- లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ళ లీలారాణి.





**విశాఖపట్నం,మార్చి 7 (వార్తాప్రభ) :** మహిళలు అన్ని రంగాల్లో తమ ప్రతిభను చూపేందుకు కృషి చేయాలని,ప్రధానంగా ముకవతులు,మహిళలు నాణ్యమైన ఆహారం తీసుకోని,శరీరక ధృఢత్వాన్ని మెరుగు పర్చుకోవాలని లీ ఫార్మా లిమిటెడ్ డైరెక్టర్ ఆళ్ళ లీలారాణి పెర్కోన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, లీ ఫార్మా లిమిటెడ్ మరియు లీ హెల్త్ డొమైన్ సంయుక్తంగా అగనంపూడి అంగన్‌వాడీ టీమ్ (విశాఖపట్నం జిల్లా) తో కలిసి అగనంపూడి సిడబ్ల్యుసి వద్ద వంటల పోటీని నిర్వహించాయి. ఈ కార్యక్రమంలోపోషకాహారం విలువలు, ప్రాధాన్యత అంశాలపై పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 25 మందికి పైగా మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. గర్భిణీలు మరియు బాలింతలకు ఎంతగానో ఉపయోగపడే ఐరన్ (ఇనుము) మరియు కాల్షియం పుష్కలంగా ఉన్న ఆహార పదార్థాలను వారు తయారుచేసి తీసుకువచ్చారు. ముఖ్య అతిథులు విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ఆసుపత్రి గైనకాలజిస్ట్ డాక్టర్ సుజాత హాజరయ్యారు. ఆమె వంటకాలను రుచి చూసి విజేతలను ప్రకటించడమే కాకుండా, అక్కడి మహిళలకు విలువైన ఆరోగ్య సలహాలను,సూచనలను అందించారు. ప్రత్యేక కార్యక్రమాలు మిల్లెట్ రెసిపీ బుక్: చిరుధాన్యాలతో చేసే వంటకాల పుస్తకాన్ని ఈ సందర్భంగా ఆవిష్కరించారు. లిలి నాటిక: మైక్రోగ్రీన్స్ (సూక్ష్మ ఆకుకూరలు) ప్రాముఖ్యతను వివరిస్తూ "చిన్న విత్తనం - పెద్ద బలం" అనే కాన్సెప్ట్‌తో ఒక చిన్న నాటికను ప్రదర్శించారు.

**మైక్రోగ్రీన్ కిట్ల పంపిణీ:** అంగన్‌వాడీ టీచర్లకు మైక్రోగ్రీన్ కిట్లను పంపిణీ చేశారు. అనంతరం లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ళ లీలారాణి మాట్లాడుతూ మహిళలు అర్థికంగా ఎదగడంతో పాటు,ఆరోగ్యానికి కాపాడుకున్నేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. నిత్య పోషక విలువలతో ఉండే ఆహారం తీసుకోవడం మేలని అన్నారు. పాల్గొన్న ప్రముఖులు ఈ కార్యక్రమంలో క్యాంప్ కోఆర్డినేటర్లు సరోజిని మరియు జయ, న్యూట్రిషనిస్ట్ మాధురి, క్రాంతి, జి ఎన్ ఎమ్ భాగ్యలత మరియు లీ ఫార్మా టీమ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వివేకానంద డిగ్రీ కాలేజీలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు..



**చల్లపల్లి/అవనిగడ్డ,మార్చి 7 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా చల్లపల్లి లోని శ్రీ వివేకానంద డిగ్రీ కాలేజీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థినులు మహిళ అధ్యాపకు లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ పెమ్మసాని రమేష్ బాబు మాట్లాడుతూ మహిళలుఆరోగ్యం ,విద్య ,ఆర్థిక అంశాల్లో స్వాతంత్ర్యాన్ని సాధిస్తే ఉజ్వల భవిష్యత్తు నిర్మించుకోవచ్చ న్నారు. దానికోసం విద్యార్థి దశలో కష్టపడి చదివి ఉన్నత స్థితికి చేరాలని విద్యార్థినులకు సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ శంకర్రావు, ఇంగ్లీష్ అధ్యాపకులు సాంబశివరావు , ఇతర అధ్యాపక బృందం విద్యార్థినులకు మరియు మహిళ అధ్యాపకులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## కలకత్తా ఆంధ్ర సంఘం ఉగాది విశిష్ట పురస్కారం అందుకోనున్న బుద్ధప్రసాద్

**అవనిగడ్డ,మార్చి 7 (వార్తాప్రభ) :** కలకత్తా ఆంధ్ర సంఘం వారి ఉగాది విశిష్ట పురస్కారానికి అవనిగడ్డ ఎమ్మెల్యే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉగాది పురస్కారాల చైర్మన్, రాష్ట్ర అసెంబ్లీ నైతిక విలువల కమిటీ చైర్మన్ డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ ఎంపికయ్యారు. కలకత్తా ఆంధ్ర సంఘం 90వసంతాల తెలుగు వెలుగులు కార్యక్రమం ఈ నెల 29వ తేదీ ఆదివారం ఉదయం 10గంటలకు ఏర్పాటు చేశారు. ఈ వేడుకలు పురస్కరించుకొని బుద్ధప్రసాదుకు "ఉగాది విశిష్ట పురస్కారం" ప్రదానం చేయనున్నారు. తెలుగు జాతి గర్వించదగ్గ వ్యక్తులలో ఒకరిగా, విద్యా, సాంస్కృతిక రంగాలలో చేస్తున్న నిరంతర కృషి, తెలుగు భాష వికాసానికి అందిస్తున్న తోడ్పాటుకు గుర్తింపుగా ఈ పురస్కారం అందించనున్నట్లు నిర్వాహకులు పెర్కొన్నారు.

## పూర్ విద్యార్థినులను మెరిట్ విద్యార్థులుగా తయారు చేయటమే మా లక్ష్యం

### -ప్రజ్ఞ ప్రిన్సిపాల్ గంజినబోయిన రామ మోహన్



**విస్సన్నపేట,మార్చి 7 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో పుట్రెల రోడ్డులోని ప్రజ్ఞ హై స్కూల్ ఫేర్వెల్ మరియు యానివర్సరీ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రిన్సిపాల్ గంజినబోయిన రామమోహన్ మాట్లాడుతూ మెరిట్ విద్యార్థులతో ర్యాం కులు సాధించడం కన్నా చదువులో వెనుకబడిన విద్యార్థినీ విద్యార్థులను వారికి అర్థమయ్యే రీతిలో బోధించడంతోపాటు వారికి ఉన్న భయాన్ని పోగొట్టి మెరిట్ విద్యార్థులుగా తయారుచేసి పదవ తరగతిలో ట్రిబుల్ ఐటీ ర్యాంకులను సాధించడం తమ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ముంగా జయరాజు, విశ్రాంత ఉపాధ్యాయులు పత్తిపాటి ధనరాజు, లిటిల్ స్టార్ అధినేత వై నరసింహారావు టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

# అత్యంత కచ్చితత్వంతో ఏకీకృత కుటుంబ సర్వే

- సర్వే స్ఫూర్తికి అనుగుణంగా సిబ్బంది చొరవచూపాలి
- ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





**జి.కొండూరు,మార్చి 7 (వార్తాప్రభ) :** సంక్షేమ పథకాల లక్ష్యసాధన, సమర్థవంతమైన అమలు, పర్యవేక్షణ, సేవల పంపిణీని మరింత మెరుగుపరచడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఎఫ్‌బీఎంఎస్)ను అభివృద్ధి చేస్తోందని, ఇందులో భాగంగా అత్యంత కచ్చితత్వంతో ఏకీకృత కుటుంబ సర్వే నిర్వహించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ తెలిపారు. శనివారం జి.కొండూరులో నిర్వహిస్తున్న ఏకీకృత కుటుంబ సర్వే (యునిఫైడ్ ఫ్యామిలీ సర్వే) ప్రక్రియను జిల్లా కలెక్టర్ లక్ష్మీశ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ గ్రామవార్డు సచివాలయ కుటుంబ డేటాబేస్‌లో నమోదైన కుటుంబాలను పరిగణనలోకి తీసకకుంటూ సర్వే నిర్వహించడం జరుగుతోందన్నారు. అర్హులైన కుటుంబాలకు సంక్షేమ ప్రయోజనాలు అందించడం, రియల్ టైమ్ గవర్నెన్స్ డేటా లేక్‌ను సంతృప్తికర స్థాయిలో నాణ్యంగా రూపొందించడం, వివిధ శాఖల ద్వారా ఆధార సహిత విధానాల రూపకల్పనకు దోహదం చేయడం లక్ష్యంగా సర్వే నిర్వహిస్తున్నట్లు వివరించారు. ప్రాథమిక సమాచారంతో పాటు సామాజిక, విద్య, నైపుణ్యాభివృద్ధి తదితర సమాచారంతో డేటా బ్యాంకు రూపకల్పన జరుగుతుందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కలెక్టర్ వెంట ఎంపీడీవో బి.వి. రామకృష్ణ నాయక్, ఇంచార్జ్ డిప్యూటీ ఎంపీడీవో ఏటుకూరి బసవలింగేశ్వరరావు,రెవెన్యూ శాఖ అధికారులు తదితరులు.

# గురుకుల విద్యార్థులకు చేయూతగా కాకాని ఆశయ సాధన సమితి

### -సంస్థ సేవలు ప్రశంసనీయం: కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





**జి.కొండూరు,మార్చి 7 (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీ4 (పబ్లిక్-ప్రైవేట్-పీపుల్ పార్ట్‌నర్‌షిప్) కార్యక్రమం లో భాగంగా జి.కొండూరు మండలం, కుంటముక్కల డా.బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులకు అందించేందుకు కాకాని ఆశయ సాధన సమితి సిద్ధం చేసిన పరుపులను కలెక్టర్ లక్ష్మీశ చేతులమీదుగా శనివారం విద్యార్థులకు అందజేశారు. సేవా భావంతో కాకాని ఆశయ సాధన సమితి అధ్యక్షులు డా. కాకాని తరుణ్ ముందుకు వచ్చి హాస్టల్ విద్యార్థులకు అవసరమైన పరుపులను అందించడం అభినందనీయమని కలెక్టర్ అన్నారు. విద్యార్థుల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న కృషిలో ఇలాంటి సంస్థలు భాగస్వాము లు కావడం గర్వకారణమన్నారు. జిల్లాలో పీ4 కార్యక్రమం విజయవంతంగా అమలవుతోందని, మార్గదర్శులు,బంగారు కుటుంబాలను అన్ని విధాలా ఎదిగేలా చేసేందుకు చేయూతనిస్తున్నా రని పేర్కొన్నారు. పేదరిక నిర్మూలనలో సమాజం లోని ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కాకాని ఆశయ సాధన సమితి అధ్యక్షులు డా. కాకాని తరుణ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ బాలికా విద్యపై ప్రత్యేక ప్రణాళికల తో ముందుకెళు తున్నారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆశయాల సాధనలో ప్రతిఒక్కరం సామాజిక బాధ్యతగా భాగస్వాములు కావాల్సిన అవసర ముందన్నారు. కార్యక్రమం అనంతరం కలెక్టర్ లక్ష్మీశ విద్యార్థులతో ముచ్చటించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి.వి.రామకృష్ణ నాయక్, ప్రిన్సిపాల్ బ్యూలా, కుంటముక్కల పిఏసిఎస్ చైర్మన్ సుఖవాసి శ్రీహరి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188